రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక
ROYAL JOURNALISM
విలేఖరులు కావలెను
అన్ని జిల్లా లకు బ్యూరోలు, స్టాఫ్ రిపోర్టర్ లు,
నియోజకవర్గ స్థాయి ఇంచార్జ్ లు,
మండలముల వారిగా రిపోర్టర్ లు కావలెను.
(అనుభవము కలవారికి ప్రాదాన్యత కలదు)
అక్రిడిటేషన్ కార్డు ఇవ్వబడును
పూర్తి వివరములకు ;
7396014218 / 6302990763
సంప్రదించగలరు
చల్లా శ్రీనివాసరావు
చీఫ్-ఎడిటర్

RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం

ద్వి భాషా దినపత్రిక
ROYAL JOURNLISAM

గుంటూరు, సంపుటి : 02 సంచిక : 148 | మంగళవారం 8 - 7 - 2025 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 | వెల : రూ.2-00

GUNTUR VOL-02 ISSUE - 148 | CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 8 TUESDAY JUNE 2025 | PAGES : 8 | Rs :2-00

# ప్రపంచంలోనే అత్యుత్తమంగా ఏపి విద్యావ్యవస్థను తీర్చిదిద్దుతా!

## నారాయణ కృషితో దేశంలోనే ఉత్తమంగా నెల్లూరు విఆర్ హైస్కూలు!

## రాజకీయ జోక్యంతో విద్యను భ్రష్టుపట్టించిన గతపాలకులు

## కూటమి ప్రభుత్వం వచ్చాక విద్యారంగంలో సమూల మార్పులు

## నెల్లూరు విఆర్ హైస్కూలు ప్రారంభోత్సవంలో మంత్రి నారా లోకేష్



**నెల్లూరు,**
రాబోయేరోజుల్లో ఎపి విద్యావ్యవస్థను దేశంలోనే ఉత్తమంగా తీర్చిదిద్దుతానని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. నెల్లూరులో సుమారు 15కోట్లరూపాయలతో అభివృద్ధిచేసిన విఆర్ స్కూలును మంత్రి లోకేష్ సోమవారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... నెల్లూరు విఆర్ హైస్కూల్ దేశంలోనే నంబర్ వన్ మోడల్ స్కూల్ గా అవతరిస్తుంది, ఈ పాఠశాలను దేశంలోనే ఆదర్శవంతంగా తీర్చిదిద్దడానికి మంత్రి నారాయణ రూపకల్పన చేశారు, నెల్లూరు నగరంలోని %ఎ=% (వెంకటగిరి రాజా) ఉన్నత పాఠశాల 150 సంవత్సరాల చరిత్ర కలిగి ఉంది. 1875 లో స్థాపించబడిన ఈ పాఠశాల నెల్లూరుకు గర్వకారణం. మంత్రి నారాయణ నాయకత్వంలో %ఎ=% మున్సిపల్ ఉన్నత పాఠశాల తిరిగి ప్రారంభించడం సంతోషకరమైన విషయం. ఇక్కడ చదువుకున్న చాలా మంది విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించారు. స్వర్గీయ బెజవాడ గోపాల్ రెడ్డి, ఎన్ జనార్దన్ రెడ్డి, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు వంటి వారు ఈ పాఠశాల పూర్వవిద్యార్థులే. విఆర్ స్కూలు సౌకర్యాలు చూసి నాకు ఆనందం కలుగుతోంది. మంగళగిరి నియోజకవర్గం నిడమర్రులో కూడా ఇదేవిధంగా స్కూలును అభివృద్ధి చేస్తున్నాం. రాబోయే అయిదేళ్లలో విఆర్ హైస్కూలు తరహాలో నియోజకవర్గానికి ఒకటి చొప్పున 175 నియోజకవర్గాల్లో లీప్ మోడల్ స్కూళ్లను అభివృద్ధిచేస్తాం.

**నారాయణ చొరవతో ప్రపంచస్థాయి సౌకర్యాలు**
నేడు మన ముందున్న మంత్రి నారాయణ విఆర్ పాఠశాలలో 5 నుండి 10వ తరగతి వరకు చదివారు, చదువు పూర్తయ్యాక అదే పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేశారు. వరల్డ్ క్లాస్ సౌకర్యాలతో ఆధునీకరించిన విఆర్ పాఠశాలలో ఈ ఏడాది 1,050 మంది నిరుపేద విద్యార్థులు డిజిటల్ విద్యను పొందుతారు. మాట నేర్పేది అమ్మ, నడక నేర్పేది అమ్మ, బాధ్యత నేర్పేది అమ్మ. మనకోసం జీవితాన్ని త్యాగం చేసేది అమ్మ, భూమి కంటే ఎక్కువ భారం మోసేది అమ్మ. అటువంటి తల్లుల రుణం తీర్చుకునేందుకే తల్లికి వందనం పథకాన్ని ప్రవేశపెట్టాం. అ,ఆలు నేర్పేది ఉపాధ్యాయులు, పిల్లల జీవితాల్లో సూపర్ హీరో టీచర్. పిల్లల భవిష్యత్తుకి పునాది వేసేది ఉపాధ్యాయులు. ఉపాధ్యాయులకు ఒక స్వార్థం ఉంటుంది, ఆయన పాఠాలు చెప్పిన అందరికీ ఫస్ట్ ర్యాంకు రావాలని, వారు ఉన్నత స్థానంలో ఉండాలని కోరుకుంటాడు, అందుకే మనకి ప్రతిరోజు కనిపించే దేవుడు ఉపాధ్యాయుడు.

**పి4 ద్వారా పేద కుటుంబాల దత్తత!**సంక్షేమంతో పాటు సమాజంలో పేదరిక నిర్మూలనకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పి4 విధానాన్ని తీసుకువచ్చారు. ఈ కార్యక్రమం ద్వారా విఆర్ స్కూల్‌లోని అనేకమంది పేద విద్యార్థుల కుటుంబాలను దాతలు దత్తత తీసుకున్నారు. నారాయణ కుమార్తె శరణి స్వయంగా 20 కుటుంబాలను దత్తత తీసుకున్నారు. ఇక్కడి విద్యార్థులకు నారాయణ విద్యాసంస్థల ద్వారా 4 సెట్ల యూనిఫాంలు, సైకిళ్లను ఉచితంగా అందిస్తామని ప్రకటించారు. అడ్మిషన్లు ప్రారంభించిన మొదటి రోజే వెయ్యికి పైగా దరఖాస్తులు వచ్చాయి. అధిక డిమాండ్ కారణంగా అడ్మిషన్లు లేవనే బోర్డును పాఠశాల ఏర్పాటు చేసింది, ఇది సానుకూల మార్పుకు స్పష్టమైన సంకేతం. వచ్చే ఏడాది మరో వెయ్యిమంది విద్యార్థులకు అడ్మిషన్లు ఇస్తారు, భవిష్యత్తులో ఇంటర్మీడియట్ స్థాయి వరకు ఉచిత విద్యను విస్తరిస్తారు. మంత్రి నారాయణ విద్యార్థులకు ఉచిత రవాణా, ఉదయం టిఫిన్, మధ్యాహ్నం భోజనం, సాయంత్రం స్నాక్స్ అందించడానికి కూడా ప్రణాళిక సిద్ధం చేశారు. పేద చిన్నారులు పెంచలయ్య, వెంకటేశ్వర్లు ఇక్కడ అడ్మిషన్ పొందినందుకు నేను వ్యక్తిగతంగా చాలా సంతోషిస్తున్నాను. వారి ఉన్నత విద్యకు నేను పూర్తి బాధ్యత వహించి, అన్నివిధాలా అండగా నిలుస్తాను.

**అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి**
ఎన్నికల సమయంలో విఆర్ హైస్కూల్‌ను అంతర్జాతీయ ప్రమాణాలతో ఆధునీకరిస్తానని, స్థానిక విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను అందిస్తానని మంత్రి నారాయణ హామీ ఇచ్చారు. ప్రజల ఆశీస్సులతో ఆయన ఎన్నికల్లో ఘనవిజయం సాధించి, మంత్రిగా బాధ్యతలు స్వీకరించాక పాఠశాలను తిరిగి తెరిపించి, ఆధునీకరించడం ద్వారా తన వాగ్దానాన్ని నిలబెట్టుకున్నారు. రాత్రి 10గంటల సమయంలో కూడా ఫోన్ చేసి వెంటపడి ఈ స్కూలు అనుమతులు సాధించుకున్నారు. నెల్లూరు విఆర్ స్కూలులో నాగార్జున కన్‌స్ట్రక్షన్ కంపెనీ సిఎస్ ఆర్ నిధులతో ?15 కోట్ల విలువైన పనులను చేపట్టడానికి ముందుకు వచ్చింది. ఈ పనులను మంత్రి నారాయణ వ్యక్తిగతంగా పర్యవేక్షిస్తూ... వేగంగా పూర్తయ్యేలా చూసుకున్నారు. నారాయణ రెండవ కుమార్తె, నారాయణ విద్యా సంస్థల డైరెక్టర్ శరణి ఆరునెలలపాటు అహర్నిశలు కష్టపడి అభివృద్ధి చేశారు. పిల్లల్లో విద్యపట్ల ఆసక్తిని రేకెత్తించేలా ఒక శక్తివంతమైన అభ్యాస వాతావరణాన్ని విఆర్ స్కూలులో సృష్టించారు. డిజిటల్ తరగతి గదులను ఏర్పాటుచేశారు. దక్షిణ భారతదేశంలోనే తొలిసారిగా పర్యావరణ పరిరక్షణకు హైడ్రోపోనిక్ వ్యవస్థల వంటి సాంకేతికతలను ప్రవేశపెట్టారు. నృత్యం, సంగీతం, డ్రాయింగ్ రూములు, ఆట స్థలం, రోబోటిక్స్ ల్యాబ్, కంప్యూటర్ ల్యాబ్, సైన్స్ ల్యాబ్ వంటి సౌకర్యాలు ఏర్పాటు చేశారు.

**విద్యాశాఖను సవాలుగా స్వీకరించా**
నాకు సవాళ్లు అంటే ఇష్టం. ఎవరూ కోరుకోని విద్యాశాఖను సవాలుగానే స్వీకరించా. గత 37 సంవత్సరాలుగా గెలవని మంగళగిరిని ఎంచుకుని మొదటి ప్రయత్నంలో ఓడిపోయా, ఆ తర్వాత పట్టుదలతో పనిచేసి గత ఏడాది ఎన్నికల్లో రాష్ట్రంలోనే 3వ అతిపెద్ద మెజారిటీతో గెలుపొందాను. విద్యాశాఖను ప్రక్షాళన చేయడమే నా తదుపరి లక్ష్యం. నేను బాధ్యతలు స్వీకరించినప్పుడు ఈశాఖలో విద్యార్థులకు సంబంధించిన సరైన డేటా కూడా లేదు. గుడ్లు, చిక్కీలు, యూనిఫాంలు... ఇలా ప్రతి అంశంలో రాజకీయ జోక్యంతో భ్రష్టు పట్టించారు. మేం అధికారంలోకి వచ్చాక విద్యారంగాన్ని రాజకీయాలకు దూరంగా ఉంచాలని నిర్ణయించాం. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ పేరు మీద విద్యా కిట్‌లు అందించాం, డొక్కా సీతమ్మ పేరు మీద సన్నబియ్యంతో మధ్యాహ్న భోజనం పెడుతున్నాం. ప్రపంచస్థాయి ప్రమాణాలకు అనుగుణంగా కెజి టు పిజి పాఠ్యాంశాల్లో మార్పులు తెచ్చాం. చిన్నారుల సమగ్ర విద్యాభ్యాసం కోసం లెర్నింగ్ ఎక్సలెన్స్ ఇన్ ఆంధ్రప్రదేశ్ మోడల్ ను ప్రవేశపెట్టాం. వన్ క్లాస్ %-% వన్ టీచర్ విధానంతో 9,600 మోడల్ ప్రైమరీ స్కూళ్లు ఏర్పాటుచేశాం. తల్లికి వందనం పథకం కింద 67.27 లక్షలమంది విద్యార్థుల తల్లుల ఎకౌంట్లకు రూ.10 వేల కోట్లు జమచేశాం.

**విలువలతో కూడిన విద్యకు ప్రాధాన్యత**
రాష్ట్ర చరిత్రలో తొలిసారిగా 16,347 పోస్టులతో మెగా డిఎస్సీని ప్రకటించి, ఇటీవలే విజయవంతంగా అభ్యర్థులకు పరీక్షలు నిర్వహించాం, త్వరలో ఉపాధ్యాయ నియామకాలు చేపట్టబోతున్నాం. టీచర్ ట్రాన్స్‌ఫర్ యాక్ట్ ద్వారా అత్యంత పారదర్శకంగా 67,732 మంది ఉపాధ్యాయుల బదిలీలు, 4,477 మందికి పదోన్నతులు కల్పించాం. రాష్ట్రవ్యాప్తంగా మెగా పిటిఎం కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో నిర్వహిస్తూ విద్యాప్రమాణాల మెరుగుదలకు తల్లిదండ్రుల సలహాలు, సూచనలు స్వీకరిస్తున్నాం. ఈనెల 10వతేదీన మెగా పిటిఎం నిర్వహిస్తున్నాం. విలువలతో కూడిన విద్యకు ప్రాధాన్యతనిస్తూ ప్రముఖ ఆధ్యాత్మికవేత్త చాగంటి కోటేశ్వరరావు గారిచే నైతిక విద్యపై పుస్తకాలు, వీడియోలు తయారుచేసి విద్యార్థులకు అందిస్తున్నాం. తరగతి గది నుంచే మహిళలను గౌరవించే పాఠ్యాంశాల బోధనతోపాటు, వారికి పాఠశాలల్లో సురక్షితమైన వాతావరణం కల్పిస్తున్నాం. పాఠ్యాంశాల్లో ఇంటిపనులు స్త్రీ,పురుషులకు సమానంగా ఉండేలా చర్యలు తీసుకున్నాం. ప్రతి శనివారం నో బ్యాగ్ డే గా ప్రకటించి, ఆరోజున యోగా, పిట్ నెట్, క్రీడలు వంటి విద్యేతర కార్యక్రమాలపై దృష్టిసారించేలా చర్యల చేపట్టాం. ఇంటర్మీడియట్ విద్యలో కీలక సంస్కరణలను అమలు చేస్తున్నాం. ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందిస్తున్నాం. సుమారు లక్ష మంది విద్యార్థులకు నీట్/జెఇఇ పరీక్షలకు మెటీరియల్ తోపాటు శిక్షణ అందిస్తున్నాం. రాష్ట్రంలో రాబోయే నాలుగేళ్లలో నూరుశాతం అక్షరాస్యతను సాధించడానికి ప్రాజెక్టు అక్షర ఆంధ్రను ప్రారంభించాం. కెజి నుంచి పిజి వరకు విద్యావ్యవస్థలో సమూల మార్పులు చేపట్టాం. విద్యావ్యవస్థలో సంస్కరణల కోసం ఉపాధ్యాయులు, అధికారుల సమిష్టి కృషితో, పట్టుదలతో పనిచేస్తున్నామని మంత్రి లోకేష్ చెప్పారు. ఈ సమావేశంలో రాష్ట్ర మంత్రులు ఆనం రాంనారాయణరెడ్డి, ఎన్ఎండి ఫరూక్, పొంగూరు నారాయణ, ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, జిల్లాకు చెందిన శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా 'సుపరిపాలనలో తొలి అడుగు'..

# గ్రామాల్లో పర్యటిస్తున్న మంత్రులు, ఎమ్మెల్యేలు



నక్కపల్లి: రాష్ట్ర వ్యాప్తంగా 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమం ఉత్సాహంగా సాగుతోంది. మంత్రులు, ఎమ్మెల్యేలు ఇంటింటికీ వెళ్లి, ప్రజా సమస్యలు తెలుసుకుంటున్నారు.ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరిస్తున్నారు. అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం దేవవరంలో హోం మంత్రి అనిత పర్యటించారు. రాబోయే నాలుగేళ్లలో ప్రభుత్వం చేపట్టబోయే కార్యక్రమాలను గ్రామస్థులకు వివరించారు. విశాఖ జిల్లా భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు సింహాచలంలో 'తొలి అడుగు' కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రభుత్వ పథకాలు అందని లబ్ధిదారులకు, అన్ని పథకాలు అందేలా చేస్తామని హామీ ఇచ్చారు.ప్రజల ఆలోచనలకు అనుగుణంగా కూటమి ప్రభుత్వ పాలన సాగుతోందని ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ అన్నారు. తెనాలిలో నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. కడప జిల్లా లింగాల మండలంలో పర్యటించిన మంత్రి సవిత.. నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ బీటెక్ రవితో కలిసి ఇంటింటి ప్రచారం చేశారు. ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా? లేదా?అని ఆరా తీశారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు పథకం అమలు చేస్తామన్నారు. జమ్మలమడుగు మండలం గండికోట, కన్నెలూరులో మంత్రి బీసీ జనార్ధన్ పర్యటించారు. ఇంటింటికీ తిరిగి కరపత్రాలు అందజేశారు. ఎన్నికల్లో జగన్ దారుణంగా ఓడిపోయినా.. 'రీకాల్ చంద్రబాబు' కార్యక్రమం చేపట్టడం సిగ్గు చేటని విమర్శించారు. వైకాపా ఇప్పటికే కాలగర్భంలో కలిసిపోయిందని ఎద్దేవా చేశారు.

# అసెంబ్లీకి రాలేని జగన్ ప్రతిపక్షానికి కూడా పనికిరారు: దేవినేని ఉమా



అమరావతి: మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత జగన్ పై టీడీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. అసెంబ్లీకి రాలేని జగన్ ఒక పిరికిపందని, ఆయన ప్రతిపక్ష నేతగా కూడా కొనసాగేందుకు అనర్హుడని ఎద్దేవా చేశారు. అమరావతిలోని టీడీపీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.బెయిల్‌పై బయట ఉన్న జగన్, చట్టాలను కాపాడే వ్యవస్థలనే బెదిరించేలా వ్యవహరించడం దారుణమని దేవినేని ఉమ అన్నారు. ప్రజాస్వామ్యం, న్యాయస్థానాలంటే ఆయనకు ఏమాత్రం గౌరవం లేదని విమర్శించారు. జగన్‌పై ఉన్న కేసుల విచారణను పోలీసు, న్యాయవ్యవస్థలు ఒక సవాలుగా స్వీకరించి, త్వరితగతిన పూర్తి చేయాలని ఆయన కోరారు. వైఎస్ హయాంలో పెట్టిన కేసుల కోసం తాను ఇప్పటికీ కోర్టుల చుట్టూ తిరుగుతున్నానని గుర్తుచేశారు.గత ఐదేళ్లలో జగన్ చేయలేని అభివృద్ధిని, ముఖ్యమంత్రి చంద్రబాబు ఏడాది కాలంలోనే చేసి చూపించారని ఉమ స్పష్టం చేశారు. "ఒక్క ఛాన్స్" అని అధికారంలోకి వచ్చి రాష్ట్రాన్ని నాశనం చేశారని, ఇప్పుడు మళ్లీ సింగయ్య శవం లాంటి ఘటనలతో కుయుక్తులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ప్రజలు 11 సీట్లకు పరిమితం చేసినా వైసీపీ నేతల బుద్ధి మారడం లేదని, ఇంకా కుట్రలు పన్నుతున్నారని మండిపడ్డారు. ఇలాంటి కుతంత్రాలు మానుకోకపోతే ప్రజలే వైసీపీని తరిమి తరిమి కొడతారని దేవినేని ఉమ హెచ్చరించారు.

# వల్లభనేని వంశీకి అస్వస్థత... ప్రైవేటు ఆసుపత్రికి తరలింపు



అమరావతి: వైసీపీ నేత, గన్నవరం నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ అకస్మాత్తుగా అస్వస్థతకు గురయ్యారు. దీంతో ఆయనను కుటుంబ సభ్యులు విజయవాడలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం నిలకడగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు.వంశీకి శ్వాస తీసుకోవడంలో తీవ్రమైన ఇబ్బంది తలెత్తడంతో, కుటుంబ సభ్యులు ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే ఆసుపత్రిలో చేర్పించారు. సమాచారం అందుకున్న వెంటనే వైద్యులు ఆయనకు అత్యవసర సేవలు అందించారు.ప్రస్తుతం వల్లభనేని వంశీ ఆరోగ్యాన్ని ఓ ప్రత్యేక వైద్య బృందం నిశితంగా పర్యవేక్షిస్తోంది. ఆయన ఆరోగ్య పరిస్థితి స్థిరంగానే ఉన్నప్పటికీ, మరికొన్ని రోజుల పాటు ఆసుపత్రిలోనే ఉంచి చికిత్స అందించాలని వైద్యులు సూచించినట్లు తెలుస్తోంది. పూర్తిస్థాయిలో కోలుకునే వరకు ఆయన వైద్యుల పర్యవేక్షణలోనే ఉండనున్నారని సమాచారం.

# జీరో పావర్టీ దిశగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తాం: మంత్రి అనగాని



తిరుపతి: జీరో పావర్టీ దిశగా రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తామని మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. అందుకోసం నియోజకవర్గాలు, జిల్లాల వారీగా అభివృద్ధి ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు చెప్పారు .తిరుపతి జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి అనగాని అధ్యక్షతన స్వర్ణాంధ్ర విజన్, పీ-4పై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "విజన్ ప్లాన్ తయారీకి ఎమ్మెల్యేలు ప్రత్యేక శ్రద్ధ వహించాలి. వ్యవసాయ, పరిశ్రమ, సేవారంగాల్లో అవకాశాలు అందిపుచ్చుకోవాలి.తిరుపతి జిల్లాను మొదటిస్థానంలో నిలబెట్టాలి. బంగారు కుటుంబాల జీవన ప్రమాణాలు పెరిగేలా చర్యలు తీసుకుంటాం" అని అన్నారు. 2018లో తెదేపా ప్రభుత్వమే మామిడి రైతులను ఆదుకుందని గుర్తు చేశారు. మళ్లీ ఇప్పుడు కూడా కిలోకు రూ.4 అదనంగా ఇచ్చి ఆదుకున్నామన్నారు.

RNI : APBIL/2023/86665
రాయల్ జర్నలిజం
ద్వి భాషా దినపత్రిక
ROYAL JOURNLISAM
విలేఖరులు కావలెను
అన్ని జిల్లాలకు బ్యూరోలు, స్టాఫ్ రిపోర్టర్లు,
నియోజకవర్గ స్థాయి ఇంఛార్జ్‌లు,
మండలముల వారిగా రిపోర్టర్లు
కావలెను
( అనుభవము కలవారికి ప్రాధాన్యత కలదు )
అక్రిడిటేషన్ కార్డు ఇవ్వబడును
పూర్తి వివరములకు సంప్రదించండి : చల్లా శ్రీనివాసరావు, ఛీఫ్ ఎడిటర్
సెల్ : 7396014218, 6302990763

### మెగా పేరెంట్స్ అండ్ టీచర్స్ 2.0 సమావేశాన్ని జయప్రదం చేయడానికి..

# ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యం చేయాలి: జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి



రాయల్ జర్నలిజం( బాపట్ల) జూలై 07 : మెగా పేరెంట్స్ అండ్ టీచర్స్ 2.0 సమావేశం పండుగ వాతావరణంలో వేడుకగా జరపాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. మెగా పేరెంట్స్ అండ్ టీచర్స్ సమావేశం నిర్వహణపై సోమవారం స్థానిక కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుంచి ఆయన వీక్షణ సమావేశం నిర్వహించారు. మెగా పేరెంట్స్ అండ్ టీచర్స్ 2.0 సమావేశాన్ని జయప్రదంగా నిర్వహించడానికి ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని కలెక్టర్ చెప్పారు. విద్యార్థుల తల్లిదండ్రులు, ప్రజా ప్రతినిధులకు ముందుగా సమాచారం పంపాలన్నారు. విస్తృతంగా ప్రచారం చేయాలని ఆయన సూచించారు. విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యా యులు గౌరవప్రదంగా వారిని ఆహ్వానించాలన్నారు. గంజాయి, మాదక ద్రవ్యాలు అరికట్టడానికి విద్యార్థుల్లో అవగాహన కల్పించాలన్నారు. విద్యార్థుల జీవితాలను కాపాడటమే లక్ష్యం కావాలన్నారు. జిల్లా వ్యాప్తంగా 1,818 ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు ఉన్నాయన్నారు. అందులో ఒకటి నుంచి 10వ తరగతి వరకు ఒక లక్ష, 59,108 మంది విద్యార్థులు ఉన్నారని చెప్పారు. విద్యార్థి మిత్ర బహుమానాలను అందుకున్న విద్యార్థులంతా నూతన దుస్తులు ధరించి పాఠశాలకు హాజరు కావాలన్నారు. జూనియర్ కళాశాలలోనూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. ఇంటర్మీడియట్ విద్యార్థులకు మొక్కలు పంపిణీ చేయాలన్నారు. "ఏక్ పేడ్ మాకే నామ్"(అమ్మ పేరుతో ఒక మొక్క) విద్యార్థులు నాటేలా అవగాహన కల్పించాలని కలెక్టర్ చెప్పారు. పాఠశాలల ప్రాంగణాలు లేదా ఇళ్ల వద్ద నాటే మొక్కల బాధ్యత విద్యార్థులదేనన్నారు. విద్యార్థులకు అవసరమైన మొక్కలు సిద్ధంగా ఉంచామని, మంగళవారం నాటికి నర్సరీల నుండి ఆయా మండలాలకు చేరుతాయన్నారు. వాటిని విద్యార్థులకు పంపిణీ చేయాలని ఆయన సూచించారు. తల్లికి వందనం పథకం కింద నగదు పంపిణీ ప్రక్రియ జిల్లాలో జరుగుతోందన్నారు. మెగా పేరెంట్స్ అండ్ టీచర్స్ మీటింగ్ లో విద్యార్థుల ప్రగతి నివేదిక, హెల్త్ కార్డుల పంపిణీ చేపట్టాలన్నారు. షైనింగ్ స్టార్ అవార్డులు పొందిన విద్యార్థులు, పూర్వ విద్యార్థులను పిలిపించి వేదికపై మాట్లాడించాలన్నారు. విద్యార్థుల్లో స్ఫూర్తిని నింపేలా ఈ కార్యక్రమాన్ని సమర్థంగా చేపట్టాలన్నారు. ఈ సమావేశాలలో ముందస్తుగా విద్యార్థుల తల్లిదండ్రులకు వివిధ రకాల క్రీడా పోటీలు నిర్వహించాలన్నారు. పండుగ వాతావరణంలో సమావేశాలు నిర్వహించాలని అధికారులకు ఆయన పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో డిఈఓ పురుషోత్తం, ఎస్ఎస్ఏ ఏపీసి నాగిరెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ విజయమ్మ, డిపిఓ ప్రభాకర్ రావు, అటవీశాఖ అధికారి వినోద్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# మందకృష్ణ మాదిగకు శుభాకాంక్షలు తెలిపిన రాజీవ్ నగర్ యువకులు




రాయల్ జర్నలిజం( కర్లపాలెం) జూలై 07 : మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ జన్మదినాన్ని పురస్కరించుకొని సోమవారం కర్లపాలెం మండలం రాజీవ్ నగర్ గ్రామానికి చెందిన యువకులు మల్లెల చిన్నోడు, మల్లెల కిరణ్, దిలీప్ కుమార్,రాజా ఆధ్వర్యంలో గ్రామ యువకులు అందరూ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏబీసీడీ వర్గీకరణలో మంద కృష్ణ పోరాటం ఎనలేనిదన్నారు.దివ్యాంగుల హక్కుల కోసం కూడా నిరంతరం పోరాడాన్నారు. మంద కృష్ణ ఆయురారోగ్యాలతో నిండూ నూరేళ్లు జీవించాలన్నారు. ఈ కార్యక్రమంలో గాన ప్రభాకర్, కుమ్మరికుంట దాసు, రాజీవ్ నగర్ యువకులు కే సురేంద్ర, చిన్న బాబు, లక్ష్మయ్య, మహేష్, వంశి, జోసెఫ్, సంతోష్, లాజర్, శామ్యూల్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# దేశానికే తలమానికంగా సుపరిపాలనే మా ఏకైక లక్ష్యం - వేగేశన నరేంద్ర వర్మ



రాయల్ జర్నలిజం( బాపట్ల) జూలై 07 : కూటమి ప్రభుత్వం ఏడాది పాలనను పురస్కరించుకుని ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన "సుపరిపాలనలో తొలి అడుగు – ఇంటింటికి తెలుగుదేశం" కార్యక్రమాన్ని స్థానిక 27,28,29 వార్డులలో బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు నిర్వహించారు. ఇంటింటికి తిరిగి కరపత్రాలను పంపిణీ చేస్తూ ముఖ్యమంత్రి నారా



చంద్రబాబునాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సరకాలంలో కూటమి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించారు. కూటమి ప్రభుత్వ ఏడాది పరిపాలన సూపర్ సిక్స్ పథకాల పై ప్రజల అభిప్రాయాలు తెలుసుకుని ప్రభుత్వ పథకాలు అందుతున్న తీరుపై ఆరా తీశారు. ఈ సందర్భంగా తాము ఎదుర్కొంటున్న పలు సమస్యలను స్థానికులు శాసన సభ్యునికి దృష్టికి తీసుకురాగా ఆయా సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా వేగేశన నరేంద్ర వర్మ రాజు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రజలకి ఇచ్చిన హామీలను సూపర్ సిక్స్ పథకాల ద్వారా ప్రతి ఇంట్లో వెలుగులు నింపేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తు0దాని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వం బాధ్యతా సాహిత్యంగా వ్యవహరించడం వల్లే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దెబ్బతిందని దాని నుంచి బయట పడేందుకు మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేస్తున్న కృషి ఎనలేదన్నారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్న కూడా తల్లికి వందన అమలు చేశాము, దేశంలో ఎక్కడా లేనివిధంగా పెన్షన్లు ఇస్తున్నాం, ఒకటో తేదీన జీతాలు ఇస్తున్నాం, అన్న క్యాంటీన్ ప్రారంభించాం ఆర్థిక వనరులు సమకూర్చుకొని అహర్నిశలు కష్టపడి కూటమి ప్రభుత్వం అద్భుతమైన కార్యక్రమాలు చేస్తుందని తెలియజేశారు. బాపట్ల నియోజకవర్గాన్ని పార్టీలకు అతీతంగా అభివృద్ధి చేస్తామని, నిరుపేద లేని సమాజ స్థాపనే ముఖ్యమంత్రి లక్ష్యం అని ఉద్ఘాటించారు. పి4 విధానాన్ని రాష్ట్రంలో ప్రవేశ పెట్టి పేదలను ఆదుకునే దిశగా కూటమి ప్రభుత్వం ముందుగు సాగుతోందని స్థానిక ప్రజలకు తెలియజేసారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో అభివృద్ధి, సంక్షేమాన్ని సమానంగా చూస్తూ రాష్ట్ర రాజధాని, పోలవరం ప్రాజెక్ట్ కు నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలనే దృఢ సంకల్పంతో ఎన్డిఏ సర్కారు పనిచేస్తోందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బాపట్ల నియోజకవర్గ పరిశీలకులు బొంతు శివ సాంబి రెడ్డి, బాపట్ల పట్టణ అధ్యక్షుడు గొలపల శ్రీనివాసరావు, క్లస్టర్ ఇన్ ఛార్జ్ మందపాటి ఆంద్రెయ, యూనిట్ ఇన్ ఛార్జ్ చాపా సోమయ్య, పట్టణ వైస్ ప్రెసిడెంట్ బూర్లె రామ సుబ్బారావు, 29వ వార్డు ప్రెసిడెంట్ పులి శ్రీనివాసరావు,28వ వార్డు ప్రెసిడెంట్ కొట్రా జానకిరామయ్య, 27వ వార్డు ప్రెసిడెంట్ చాపా ప్రశాంత్, క్లస్టర్ యూనిట్, బూత్ ఇన్ ఛార్జ్ లు మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# "డ్రైవర్ ప్రొఫిషియెన్సీ స్కిల్ ఎన్‌హాన్స్‌మెంట్ క్యాప్సూల్ కోర్స్" ప్రారంభించిన జిల్లా ఎస్పీ

**-కుటుంబ బాధ్యత దృష్టిలో ఉంచుకొని అప్రమత్తతతో వాహనాన్ని నడపాలి**
**-శిక్షణలో నేర్చుకున్న మెళకువలను ఆచరించాలి : పోలీస్ విధులలో డ్రైవర్ బాధ్యత కీలకమైనది**




రాయల్ జర్నలిజం( బాపట్ల) జూలై 07 : పోలీస్ విధులలో డ్రైవర్ బాధ్యత కీలకమైనదని జిల్లా ఎస్పీ తుషార్ డూడి తెలిపారు. జిల్లా పోలీస్ వాహన డ్రైవర్లకు నిర్వహించే "డ్రైవర్ ప్రొఫిషియెన్సీ స్కిల్ ఎన్‌హాన్స్‌మెంట్ క్యాప్సూల్ కోర్స్" ను సోమవారం స్థానిక పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో జిల్లా ఎస్పీ ప్రారంభించారు. శిక్షణలో భాగంగా ప్రదర్శించిన వాహన విడిభాగాలను ఎస్పీ పరిశీలించారు. అధునాతన డ్రైవింగ్ నైపుణ్యాలను అభివృద్ధి చేయడం, ప్రమాద నివారణ సాంకేతికతలు, వాహనాల నిర్వహణ, వీవీఐపీ కాన్వాయ్ ప్రోటోకాల్స్ పాటించడం, అత్యవసర పరిస్థితులలో డ్రైవర్లు మరింత భద్రంగా, వృత్తిపరమైన పరిపక్వతతో విధులు నిర్వహించేందుకు అవసరమైన నైపుణ్యాలను మెరుగుపరచడం వంటి అంశాలపై ఈ కోర్సు ద్వారా శిక్షణ ఇవ్వబడుతుంది. జూలై 7వ తేదీ నుండి 10వ తేదీ వరకు నాలుగు రోజుల పాటు పోలీస్ డ్రైవర్లకు ఈ కోర్సు నిర్వహించబడుతుంది. సిబ్బందిని రెండు బ్యాచ్‌లుగా విభజించి, ఒక్కో బ్యాచ్‌కు రెండు రోజులపాటు శిక్షణ ఇవ్వనున్నారు. ఈ రోజు నిర్వహించిన శిక్షణ తరగతిలో 40 మంది పోలీస్ డ్రైవర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు ఎందుకు జరుగుతున్నాయనే విషయాన్ని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలన్నారు. ప్రధానంగా మానవ తప్పిదాలు మరియు వాహన నిర్వహణ లోపాల వలన రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని తెలిపారు. వాహనాల పనితీరు, బ్రేక్‌లు, టైర్లు వంటి అంశాలను ఎప్పటికప్పుడు పరిశీలించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి డ్రైవర్ తన వాహనం పరిస్థితిని సరిగ్గా తెలుసుకొని, వాహనం ఎంత వేగంలో నడపాలో స్పష్టంగా అవగాహన కలిగి ఉండాలన్నారు. పోలీస్ విధులు ఎప్పుడు ఏ విధంగా ఉండబోతున్నాయో ముందుగానే ఊహించలేమని, అత్యవసర పరిస్థితులలో, సుదూర ప్రాంతాలకు అధికారులను, సిబ్బందిని తీసుకెళ్లవలసి వచ్చినప్పుడు వాహనాన్ని ఎక్కువసేపు నడపడం వలన అలసట కలగవచ్చని, నిద్రమత్తులోకి జారుకునే అవకాశం ఉంటుందని హెచ్చరించారు.




అటువంటి సమయంలో వాహనంలో ఉన్న అధికారికి విషయం తెలిపి, తక్షణం విశ్రాంతి తీసుకోవాలన్నారు. నిద్రమత్తులో వున్నప్పటికీ వాహనం నడపగలమనే ఓవర్ కాన్ఫిడెన్స్ ప్రమాదకరమని గుర్తించాలన్నారు. ట్రాఫిక్ నిబంధనలు మనం పాటించినా, ఎదుటివారు పాటించకపోవడం వల్ల కూడా ప్రమాదాలు జరగవచ్చని, అందువల్ల ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలన్నారు. సాధారణ మనిషి రెండు కన్నులతో చూస్తే, పోలీస్ వాహనం నడిపే డ్రైవర్ నాలుగు కన్నులతో చూసేంత అప్రమత్తత కలిగి ఉండాలని



సూచించారు. ముందు, వెనుక, చుట్టూ పర్యావరణాన్ని గమనిస్తూ వాహనం నడపాలన్నారు. వాహనాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా, మంచి పనితీరులో ఉంచుకోవాలని, ఏదైనా రిపేర్ అవసరమైతే వెంటనే చేయించుకోవాలన్నారు. మీపై ఆధారపడే కుటుంబ సభ్యులను గుర్తుంచుకొని అప్రమత్తంగా వాహనం నడపాలన్నారు. మీ వాహనంలో ప్రయాణిస్తున్న అధికారిని సురక్షితంగా గమ్యస్థానానికి చేర్చే బాధ్యత డ్రైవర్ పై ఉందన్నారు. జిల్లాలోని పోలీస్ వాహన డ్రైవర్లకు సురక్షితంగా వాహనాలను నడిపించేందుకు రెండు రోజుల పాటు "ప్రొఫిషియెన్సీ స్కిల్ ఎన్‌హాన్స్‌మెంట్ క్యాప్సూల్ కోర్స్" నిర్వహించబడుతోందని, ఇందులో సూచించిన మెళకువలను అంకితభావంతో నేర్చుకొని ఆచరించాలని ఎస్పీ గారు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏ.ఆర్.డి.ఎస్.పి పి.విజయ సారధి, బాపట్ల మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ భాను వెంకట రంగారావు, ఎమ్.టి ఆర్ఐ శ్రీకాంత్, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదికలో సమస్యలు విన్నవింసుకున్న 55 మంది అర్జీదారులు



రాయల్ జర్నలిజం( బాపట్ల) జూలై 07 : అర్జీలు పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం చూపాలని జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ పోలీస్ అధికారులను ఆదేశించారు. బాపట్ల జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో సోమవారం జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 55 మంది అర్జీదారులు తమ సమస్యలను ఎస్పీ కి విన్నవించారు. కుటుంబ సమస్యలు, ఆర్థిక లావాదేవీలు, ఆస్తి తగాదాలు, స్థల వివాదాలు ఇతర పలు సమస్యలపై వచ్చిన ప్రజల అభ్యర్థనలను ఎస్పీ కూలంకషంగా విని, అర్జీలను పరిశీలించి, సంబంధిత పోలీస్ అధికారులతో మాట్లాడి అర్జీ దారుల సమస్యలను త్వరితగతిన చట్టపరిధిలో పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పోలీస్ అధికారులతో మాట్లాడుతూ బాధితులతో మర్యాదపూర్వకంగా వ్యవవహరిస్తూ, వారి సమస్యలను నిర్దేశిత గడువులోనే సంతృప్తికరరీతిలో






పరిష్కరించాలన్నారు. పునరావృత అర్జీలు రాకుండా శాశ్వత పరిష్కారాలు చూపాలని స్పష్టం చేశారు. అర్జీలను పరిష్కరించేందుకు తీసుకున్న చర్యలకు సంబంధించిన నివేదికలను సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల డిఎస్పీ రామాంజనేయులు, చీరాల డిఎస్పీ మోయిన్, పీజీఆర్ఎస్ సెల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక
ROYAL JOURNLISAM


# జనవిజ్ఞాన వేదిక కాకినాడ జిల్లా నూతన కమిటీ ఎన్నిక



కాకినాడ(రాయల్ జర్నలిజం) జూలై 7 :జనవిజ్ఞాన వేదిక కాకినాడ జిల్లా సమావేశం ఎస్టీయూ విద్యా భవన్‌లో కిరణ్మయి అధ్యక్షతన నూతన కమిటీ ఎన్నుకోవడంజరిగింది. దీనికి జనవిజ్ఞాన వేదిక జాతీయ ప్రధాన కార్యదర్శి ఎంవీఆర్ కృష్ణజీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సైన్స్‌పై సరైన అవగాహన ప్రజల జీవితాలను మెరుగుపరుస్తుందని నొక్కి చెబుతూ, సంస్థ లక్ష్యాలు మరియు కార్యక్రమాలను ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ డాక్టర్ ఆలపాటి శ్రీనివాస్ మాట్లాడుతూ(జె.ఎన్.టి.యు) ప్రపంచ స్థిరత్వానికి ప్రజా అవగాహన యొక్క ప్రాముఖ్యతను హైలైట్ చేశారు.ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడంలో ప్రజా అవగాహన అవసరాన్ని రిటైర్డ్ విద్యావేత్త డాక్టర్ అబ్బయ్య నొక్కి చెప్పారు.పి. సుబ్బరాజు (జిల్లా ప్రగతిశీల రచయితల సంఘం అధ్యక్షుడు), కాశీ విశ్వనాథ్, శ్రీనివాస్, కొమ్మన తాతరావు మరియు రామకృష్ణ (ఎస్.టి.యు.జిల్లా నాయకులు) ఇతర పాల్గొనేవారు.కొత్తగా ఎన్నికైన కమిటీ సభ్యులు:గౌరవాధ్యక్షులు: డా.కాదా వెంకటరమణ,అధ్యక్షులు: కొమ్మన తాతారావు,ప్రధాన కార్యదర్శి: పోతు రామకృష్ణ,కోశాధికారి: దీక్షితులు కిరణ్మయి,ఉపాధ్యక్షులు: సత్యమూర్తి, చింతపల్లి సుబ్బారావు,కార్యదర్శి: మాళవికసలహా మండలి సభ్యులు గా డా.ఆలపాటి శ్రీనివాస్,,డాక్టర్ జి. అబ్బయ్య,పడాల సూర్యప్రసాద్, క్రియా జగన్నాథరావు ఎన్నికాబడినారు.

# రాష్ట్ర ఖనిజ సంపద, కూటమి పార్టీల ఖజానా కా?

## రాష్ట్రాన్ని కొల్లుగొడుతున్న కూటమి ప్రభుత్వం :రాష్ట్ర వైకాపా మహిళా విభాగ ఉపాధ్యక్షురాలు జమ్మలమడక నాగమణి




కాకినాడ(రాయల్ జర్నలిజం) జూలై 7 : రాష్ట్రంలో మట్టి మాఫియా పేరుతో కొల్లగొడుతున్న మైనింగ్, రాష్ట్ర ఖజానాను ప్రయివేటు వ్యక్తులకు దారాదత్తం చేయడంలో కూటమి ప్రభుత్వం నిరంకుశత్వంగా వ్యవహరించడంపై రాష్ట్ర వైకాపా మహిళా విభాగ ఉపాధ్యక్షురాలు జమ్మలమడక నాగమణి దుయ్యపట్టారు. సోమవారం కూటమి పాలన చేస్తున్న అవినీతిని ఎండగడుతూ మీడియాకు ఒక ప్రకటన విడుదల చేసారు. ఈ సందర్భంగా జమ్మలమడక మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రోజురోజుకు అవినీతిమయంలో కూరుకుపోతూ.. అక్రమ పరిపాలన కొనసాగిస్తుందన్నారు. విజయవాడ రూరల్‌లకు సంబంధించి కొత్తూరులో ఉన్న 150ఎకరాల విస్తీర్ణంలో ఉన్న చెరువులో మట్టిని ఓ ప్రయివేటు వ్యక్తి తన పొలంలో మెరకు చేసుకునేందుకు అనమతులు ఇచ్చారని... ఈ వార్త కథనం తెలుగుదేశం పార్టీకి, కూటమి ప్రభుత్వంకు మానస పుత్రికగా ఉన్న ఏబిఎన్ ఆంధ్రజ్యోతి పత్రికలో ప్రచురించడం జరిగిందన్నారు. స్థానిక గ్రామస్తులు ఎన్నో పర్యాయాలు ఒత్తిడికి గురయ్యి ఉన్నతాధికారులు, ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్ళడంతో తప్పని పరిస్తితిలో ఆ... పత్రిక ప్రచురించడం జరిగిందన్నారు. ఆ వ్యక్తికి కేవలం 5వేల క్యూబిక్ మీటర్లకే అనుమతి ఇస్తే .. లక్ష క్యూబిక్ మీటర్లు త్రవ్వాడంటే ఎంత అక్రమానికి పాల్పడడ్డాడో అవగతమవుతోందన్నారు. తాడేపల్లిలో ఉన్న అతని వ్యవసాయ భూమిలో త్రవ్వుకునేందుకు 2 సర్వే నెంబర్లు ఇచ్చి.. అక్కడ మానేసి కొత్తూరులో ఉన్న చెరువులో మట్టిని త్రవ్వి పది ఇటుక బట్టీ పరిశ్రమలకు, రియల్‌ఎస్టేట్ భూముల్లోకి మట్టిని తరలించారని ఆగ్రహించారు. ఇదంతా ఎవరబ్బ సొమ్ముఅని అనుమతులు ఇచ్చారని ప్రశ్నించారు. భారీ యంత్రాలతో పగలు రాత్రి అన్నది లేకుండా పెద్ద గుంతలతో మట్టిని త్రవ్వుచున్నారన్నారు. భవిష్యత్తులో రైతులకు ఉపయోగించుకునేందుకు వీలు లేకుండా చెరువును తయారు చేసారంటే ప్రభుత్వం ఏస్థాయిలో అవినీతిలో కూరుకుపోయిందో ప్రజలు అర్ధం చేసుకోవాలన్నారు. ఏపిఎండిసికి కూటమి ప్రభుత్వం ఖజానా తళాలు ఇచ్చేసి.. వారికి ఎంత కావల్సి వస్తే అంత రుణాలు తెచ్చుకోండని చెప్పడంపై జమ్మలమడక ఆగ్రహించారు. వారికి ఎవరిచ్చారు అధికారం... రాష్ట్రం కూటమి చేతుల్లో పెట్టారంటే.. ప్రజలకు మేలు చేస్తారని కానీ కీడు చేస్తారని కాదన్నారు. ప్రజల నుంచి ఎంత పిర్యాదులు చేసినా అక్కడ ఉన్న ఏడి,డిడి కానీ మాట్లాడకపోవడం దారుణమన్నారు. వాంతా అవినీతిలో కూరుకుపోయి రాష్ట్రంను కొల్లగొట్టేసి ఎందుకు పనికీ రాకుండా చేస్తున్నారని, రాబోయే రోజుల్లో ప్రజలు కూటమి ప్రభుత్వాన్ని క్షమించరన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు ఖనిజ సంపదను తన సొంత ఖజానాగా అనుకుని రాష్ట్రంను ఎందుకు పనికిరాకుండా చేస్తున్నారన్నారు. వైకాపా ప్రభుత్వంలో వచ్చిన నిధులు, మెడికల్ కాలేజిలు వచ్చిఉంటే.. కూటమి ప్రభుత్వంలో ఏదో వచ్చినట్లుగా గొప్పలు చెప్పుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. కేంద్రం మెడికల్ కాలేజిలకు అనుమతులు ఇస్తుంటే కూటమి ప్రభుత్వం చేతకాని ప్రభుత్వంలా మా వద్ద ఎలాంటి సౌకర్యాలు లేవని చెప్పుకొని, ప్రయివేటు కాలేజీలకు కొమ్ము కాస్తున్నారన్నారు. ఇలా ఏది చూసినా ప్రయివేటు వ్యక్తులకు దారాదత్తం చేస్తున్నారన్నారు. ప్రజలు గమనిస్తున్నారని, సరైన సమయంలో బుద్ధి చెబుతారని జమ్మలమడక నాగమణి అన్నారు.

# అంతర్జాతీయ స్వచ్ఛంద సంస్థలలో ఒకటైన జె సి ఐ.విభిన్న మైనది

## నేషనల్ ప్రెసిడెంట్ జెసి అంకుర్




కాకినాడ (రాయల్ జర్నలిజం) జూలై 7 :కాకినాడ స్థానిక తిరుపతి బీమాస్ రెస్టారెంట్ హాల్ నందు ఘనంగా జే సి ఐ సభ్యులు అధికారిక మీటింగ్ నిర్వహించినారు. ఈ మీటింగ్ కు ముఖ్యఅతిథిగా నేషనల్ ప్రెసిడెంట్ జెసి అంకుర్ హాజరైనారు. అంతర్జాతీయ సంస్థలలో ఒకటైన జె సి ఐ విభిన్న మైనదని వ్యక్తిత్వ వికాసానికి తోడ్పడే అంతర్జాతీయ స్వచ్ఛంద సంస్థ 1915లో ప్రారంభపడిన జె సి ఐ ఒకటేనని నేషనల్ ప్రెసిడెంట్ జెసి అంకుర్ పేర్కొన్నారు. ఆయన కాకినాడ జై సి ఎఫ్ అధికారిక పర్యటనకు విచ్చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యక్తిత్వ వికాసం మానవులందరికీ చాలా అవసరమని కాకినాడ జెసిఐ ఆధ్వర్యంలో నిర్వహించిన సభలో జెసి డాక్టర్ తన్మయి రామచంద్రన్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించినారు. ఛాంబర్ ఇంటర్నేషనల్ ద్వారా గవర్నమెంట్ స్కూల్స్ మరియు గవర్నమెంట్ ఎయిడెడ్ స్కూల్స్ చదువుకుంటున్న బాలబాలికలు చదువు లో ప్రతిభ కనబరుస్తూ 65% తెచ్చుకున్న పిల్లలకి స్కాలర్షిప్స్ ప్రతి సంవత్సరం ఇస్తారు.దీని నిమిత్తం జె సి ఐ కాకినాడ పోర్ట్ ప్రెసిడెంట్ మరియు హాసిని డెంటల్ క్లినిక్ ప్రొప్రైటర్ జెసి డాక్టర్ పి తన్మయి రామచంద్ర వారీ నాన్నగారు జ్ఞాపకార్థం 50,000 రూపాయిలు పిల్లలు చదువుల స్కాలర్షిప్ కి స్పాన్సర్షిప్ ఇచ్చారు. అలాగే జోన్ లో వివిధ సభ్యులు అందరూ కలిపి సుమారు రెండున్నర లక్షల రూపాయిలు వరకు పిల్లలు చదువులు నిమిత్తం జూనియర్ ఛాంబర్ ఇంటర్నేషనల్ నేషనల్ ప్రెసిడెంట్ అంకుర్ గారి కి అందజేశారు. జే సి ఐ నేషనల్ ప్రెసిడెంట్ అంకుర్ గారు ఇలా ఈ విధంగానే ఉదార స్వభావం తో పిల్లల చదువుకు ముందుకు వచ్చిన దాతలునీ అభినందించారు. ఈ సభలో కాకినాడ పోర్టు తరపున తన్మయి రామచంద్రన్ అధ్యక్షురాలు, కాకినాడ క్విన్స్ తరఫున జెసి పి లిఖిత, మైల్ స్టోన్ తరపున ఆర్ శ్రీకాంత్, యువ తరఫున జెసి బి సునీల్, ఆదర్శ డైమండ్స్ తరపున జెసి పి విశాల్ తదితరులు పాల్గొన్నారు. గత ఆరు నెలలుగా చేసిన కార్యక్రమ వివరాలు భవిష్యత్తులో చేయబోయే కార్యక్రమాలు నేషనల్ ప్రెసిడెంట్ కు రిపోర్టు ద్వారా అందజేసినారు. వివిధ ఎల్.ఓ.లు ద్వారా చేస్తున్న కార్యక్రమాలను సమీక్షించి నేషనల్ ప్రెసిడెంట్ అందరినీ అభినందించారు. ఈ సందర్భంగా జోన్ ప్రెసిడెంట్ ఏ సంతోష్ కుమార్ మాట్లాడుతూ కాకినాడ జెసిఐ ద్వారా వివిధ కార్యక్రమా వివరాలను నేషనల్ ప్రెసిడెంట్ కి తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా వేదికను అలంకరించిన వారు లో తన్మయి రామచంద్రన్ కాకినాడ పోర్ట్ అధ్యక్షురాలు, పి లిఖిత , శ్రీకాంత్, పీ వినిల్, బి.సునీల్, వి. చైతన్య, తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ అనిరుద్, ఎ .ప్రవళిక, ఎం వి ఆర్ మోహన్ కుమార్, వి కామేశ్వరి, పి శ్రీనివాస్, జె భాను శంకర్, పి వైదేహి, డి రమ్య, డి రవితేజ, ముత్త కుమార్, సిహెచ్ వీరభద్రం, జోన్ వై స్ ప్రెసిడెంట్ , చైతన్య రాజీవ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సభకు ముఖ్య అతిథులను మరియు జెసిఐ సభ్యులను జెసి గీతమ్ తదితరులు స్వాగతం పలికినారు. మీటింగ్ చివరిలో సౌందర్య వందనం సమర్పించినారు.

# ఘనంగాఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

## ఉచిత వైద్య, రక్తదాన శిబిరాలు ఏర్పాటు




కాకినాడ(రాయల్ జర్నలిజం) జూలై 7 : ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం, పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ జన్మదినం వేడుకలను కాకినాడలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సోమవారం స్థానిక నరసన్న నగర్ పాండురంగ స్వామి దేవాలయం ప్రక్కన గల కమ్యూనిటీ హాలులో పేదలకు ఉచిత వైద్య శిబిరం, మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. బాబు జగజ్జీవన్ రామ్ యూత్ ఆధ్వర్యంలో దివంగత ఎమ్మార్పీఎస్ నేత కొండేపూడి శ్యాంబాబు స్ఫూర్తితో ఏర్పాటు చేసిన ఈ వైద్య శిబిరాన్ని కాకినాడ ఆర్డీవో ఎస్ మల్లిబాబు ప్రారంభించారు. ఈసందర్భంగా మల్లి బాబు మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బాబు జగ్జీవన్ రామ్ యువత సేవా కార్యక్రమాలు చేయడం డం అభినందనీయమన్నారు. ఉద్యమ నేత కొండేపూడి శ్యాంబాబు తనకు సుపరిచితుడని, నమ్మిన సిద్ధాంతం కొరకు అవిశ్రాంత పోరాటం చేశారని గుర్తు చేసుకున్నారు. స్థానిక యువత ఆయన స్ఫూర్తితో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. శ్యాంబాబు తనయుడు డాక్టర్ కొండేపూడి రాజాజీ మాట్లాడుతూ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ జన్మదినం, ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మెగా వైద్య శిబిరం, రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశామని చెప్పారు. వర్గీకరణ మందకృష్ణ సుదీర్ఘ పోరాటంతోనే సాధ్యమైందన్నారు. మందకృష్ణ పోరాటం దేశంలోని అన్ని కులాలకు ఆదర్శమని, తన తండ్రి శ్యాంబాబు తనయులుగా ఈ కార్యక్రమం చేయడం గర్వంగా ఉందన్నారు. ఎమ్మార్పీఎఎస్ పతాకం ఆవిష్కరించి, అభిమానులు కోలాహలం మధ్య కేకు కోసి సంబురాలు చేసుకున్నారు. రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ డాక్టర్ పి దుర్గరాజు ఆధ్వర్యంలో రక్తసేకరణ జరుగగా ఉచిత వైద్య శిబిరంలో ఫిజిషియన్ డాక్టర్ రవి కిరణ్, అర్థోపెడిక్ డాక్టర్ రమేష్ చంద్ర, జిజిహెచ్ ఏఆర్ఎమ్ఓ డాక్టర్ యండమూరి లావణ్య, సివిల్ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ ఎమ్ విశ్వనాధ్ గంగాధర్, పలువురు ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# పి.ఎం.సూర్య ఘర్ పథకాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయడానికి అధికారులు సంయుక్తంగా కృషి చేయాలి



రాయల్ జర్నలిజం( బాపట్ల) జూలై 07 : జిల్లాలో పి.ఎం.సూర్య ఘర్ పథకము క్రింద ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను వేగవంతం గా పూర్తి చేయడానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పీఎం సూర్యఘర్ పథకాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయడానికి మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, డివిజనల్ అభివృద్ధి అధికారులు సంయుక్తంగా కృషి చేయాలని ఆయన చెప్పారు. పీఎం సూర్య ఘర్ కార్యక్రమం రిజిస్ట్రేషన్లు ముందంజలో ఉన్న జె. పంగులూరు మరియు నగరం మండల పరిషత్ అభివృద్ధి అధికారులను జిల్లా కలెక్టర్ అభి నందించారు. సంతమాగులూరు, మార్టూరు, కొరిశపాడు, కొల్లూరు, బాపట్ల, వేమూరు మండల పరిషత్ అభివృద్ధి అధికారులు సూర్యఘర్ రిజిస్ట్రేషన్లు చేయడం లో నిర్లక్ష్యంగా ఉన్నారని పద్ధతి మార్చుకోవాలని కలెక్టర్ హెచ్చరించారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారులు మరియు డి.ఆర్.డి.ఏ ఏ.పి.ఎంలు గ్రామస్థాయిలో ఈ కార్యక్రమం పై విస్తృత ప్రచారం కల్పించాలని ఆయన చెప్పారు. జిల్లాలో పి4 కార్యక్రమం బాగా అమలు జరిగిందని ఈ విషయంపై ముఖ్యమంత్రి నుండి అభినందనలు వచ్చాయని కలెక్టర్ చెప్పారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన అర్జీలను వెంటనే పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జి. గంగాధర్ గౌడ్, డి.ఆర్.డి ఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాసరావు, డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయలక్ష్మి, జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ విజయమ్మ, గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ వెంకటేశ్వర రావు, జిల్లారవాణా శాఖ అధికారి పరంధామ రెడ్డి, జిల్లా పౌర సరఫరాల శాఖ జిల్లా మేనేజర్ శివ పార్వతి, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి రాధా మాధవి ,బాపట్ల రెవెన్యూ డివిజన్ అధికారి పి. గ్లోరియా తదితరులు పాల్గొన్నారు.

# కుట్టు శిక్షణతో ఉపాధి అవకాశాలు



కాకినాడ(రాయల్ జర్నలిజం) జూలై 7 : మహిళలు స్వయం సమృద్ధి సాధించి వారి కాళ్లపై వారు నిలబడేలా ఉపాధి అవకాశాలకు కుట్టు శిక్షణ దోహదపడుతుందని మహిళా పాలిటెక్నిక్ కళాశాల విశ్రాంతి ఉద్యోగి ఉంగరాల సుబాకర్ పేర్కొన్నారు. రమణయ్యపేటలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కుట్టు శిక్షణ కేంద్రానికి కుట్టు మిషన్ ను సుబాకర్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుట్టు శిక్షణ పొందిన మహిళలు తమ ఇంటి వద్దనే స్వయం ఉపాధి పొందే అవకాశం ఉంటుందన్నారు. ప్రముఖ సాహిత్య వేత్త డాక్టర్ శిరీష మాట్లాడుతూ మనిషికి ఉండాల్సిన గొప్పగుణం దాన గుణమన్నారు. ఆ దిశగా సంపాదనలో కొంత శాతాన్ని సేవా కార్యక్రమాలకు వెచిస్తున్న సుబాకర్ సేవా తత్పరత అభినందనీయమన్నారు .ఈ సందర్భంగా ట్రస్ట్ నిర్వాహకులు అడబాల రత్న ప్రసాద్ ఆధ్వర్యంలో సుభాకర్ ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్ నాయుడు, బుద్ధరాజు సత్యనారాయణ రాజు, సత్యనారాయణ చౌదరి ,శ్రీలక్ష్మి, విజయలక్ష్మి, బోనం తులసి, భారతి తదితరులు పాల్గొన్నారు.

# చాక్లెట్లను పరిమితంగా తీసుకోవాలి



కాకినాడ(రాయల్ జర్నలిజం) జూలై 7 : కొన్ని రకాల చాక్లెట్లను తీసుకోవడం ద్వారా పలు ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నా వాటిని పరిమితంగా తీసుకోవాలని డాక్టర్ అడ్డాల సత్యనారాయణ పేర్కొన్నారు. రమణయ్యపేట ఏపీఐఐసీ కాలనీలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రపంచ చాక్లెట్లు దినోత్సవం పురస్కరించుకుని జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు . చిన్నపిల్లల నుంచి పెద్దవారి వరకు చాక్లెట్లు అంటే ఇష్టంగా తింటార న్నారు. సాధారణంగా వీటిని ఇష్టపడని వారు0డరన్నారు. చాక్లెట్లలో ఉండే కొవ్వు పదార్థాల వలన బరువు పెరుగుతారని తద్వారా మధుమేహం, అధిక రక్తపోటు వంటి దీర్ఘకాలిక రోగాలకు గురయ్యే అవకాశం ఉందన్నారు. చాక్లెట్లు తిన్న తర్వాత నోరు శుభ్రం చేసుకోకపోతే పళ్ళు పుచ్చిపోయే అవకాశం ఉందన్నారు .డార్క్ చాక్లెట్లు ,కోకో చాక్లెట్లు ఆరోగ్యానికి మంచివని వీటిని తీసుకోవడం వలన రక్తనాళాల్లో రక్త ప్రసరణ క్రమబద్ధం అవడంతో పాటు బిపి అదుపులో ఉంటుందన్నారు. ఈ చాక్లెట్లు గుండెకు మేలు చేస్తాయని, మానసిక ఒత్తిడిని తగ్గిస్తాయని డాక్టర్ అడ్డాల తెలిపారు. ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్, నిమ్మకాయల వెంకటేశ్వరరావు, ఎస్.శ్రీ నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఏపీలో కొత్త ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్.. భారీ ప్రాజెక్టులతో ఆ ప్రాంతం దశ తిరిగింది.. భూముల ధరలకు రెక్కలు

అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లోని విజయనగరం జిల్లా భోగాపురంలో అంతర్జాతీయ విమానాశ్రయం వచ్చే ఏడాదికి సిద్ధం కానుంది. దీని రాకతో చుట్టుపక్కల ప్రాంతాలు అభివృద్ధి చెందుతున్నాయి. పర్యాటక శాఖకు ప్రభుత్వం 80 ఎకరాలు కేటాయించగా, ఒబెరాయ్, మై కేర్ సంస్థలకు 40 ఎకరాల చొప్పున భూములు కేటాయించారు. జీఎంఆర్ సంస్థ రూ.500 కోట్లతో ఫైవ్ స్టార్ హెూటల్ నిర్మించనుంది. విమానాశ్రయానికి అనుసంధానంగా 15 లింక్ రోడ్లు నిర్మించనున్నారు. భోగాపురం విమానాశ్రయం ప్రాంతంలో భూముల ధరలు పెరుగుతున్నాయి.ఆంధ్రప్రదేశ్‌లో మరో అంతర్జాతీయ విమానశ్రయం సిద్ధమవుతోంది.. వచ్చే ఏడాదికి దీనిని సిద్ధం చేయనున్నారు. విజయనగరం జిల్లా భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. అయితే భోగాపురం విమానాశ్రయం రాకతో చుట్టుపక్కల ప్రాంతాలు అభివృద్ధి చెందుతున్నాయి. ఏపీ స్కూబా డైవింగ్ సంస్థకు చింతపల్లి తీరంలో టూరిజం కాటేజీలను కేటాయించారు. ఈ మేరకు కాటేజీల పునర్నిర్మాణం జరుగుతోంది.. నాలుగున్నర ఎకరాల్లో దీనిని చేపట్టారు.ఏపీ ప్రభుత్వం పర్యాటక శాఖకు 80 ఎకరాల భూమిని కేటాయించింది. ఈ 80 ఎకరాల భూమిలో.. ఒబెరాయ్ సంస్థకు 40 ఎకరాలు.. మై కేర్ సంస్థకు 40 ఎకరాలు చొప్పున ఇచ్చారు. వీటికి తోడుగా ఫైవ్ స్టార్ హెూటల్స్ కూడా రానున్నాయి.. భోగాపురం, భీమిలి మండలాల్లో ఏర్పాటు కానున్నాయి. జీఎంఆర్ సంస్థ రూ.500 కోట్లతో భోగాపురం ఎయిర్‌పోర్ట్‌ను ఆనుకుని ఫైవ్ స్టార్ హెూటల్ నిర్మించనుంది. రూ.100 కోట్లతో ఓ ప్రైవేట్ బీచ్ ఫ్రంట్ రిసార్ట్ నిర్మాణం కూడా మొదలైంది. దాదాపుగా రూ.150 కోట్లతో ఎయిర్‌పోర్ట్ దగ్గర కన్వెన్షన్ సెంటర్ కూడా ఏర్పాటు కానుంది. ఇప్పటికే తాజ్ హెూటల్‌ను భీమిలి మండలంలో నిర్మించాలని నిర్ణయించారు.భోగాపురం ఎయిర్‌పోర్ట్‌కు ఒకవైపు 16వ నేషనల్ హైవే ఉంది.. మరోవైపు అందమైన, అందర్నీ ఆకట్టుకునే సముద్రతీరం కూడా ఉంది. వీఎంఆర్‌డీఏతో పాటు ప్రభుత్వ శాఖలు ప్రయాణికులు సులువుగా చేరుకోవడానికి వీలుగా 15 లింక్ రోడ్లు కూడా నిర్మించనున్నాయి. విశాఖపట్నం తీర రోడ్డును కూడా ఆరు వరుసలుగా విస్తరించాలని భావిస్తున్నారు. నాలుగైదు ఫైవ్ స్టార్ హెూటళ్లను ఆనందపురం, తగరపువలస మధ్య కట్టాలనే ఆలోచనలు కూడా ఉన్నాయి. ఢిల్లీలో ఉన్నట్లు టౌన్‌షిప్ నిర్మించాలని జీఎంఆర్ సంస్థకు ప్రభుత్వం దగ్గర ఉన్న 500 ఎకరాలను ఇచ్చారు.అంతేకాదు భోగాపురం విమానాశ్రయం దగ్గర వంద ఎకరాల్లో ఐటీ కంపెనీ ఏర్పాటు చేసే ఆలోచనలో ఉంది ప్రభుత్వం. ఈ మేరకు 2018లో పరిశ్రమల శాఖకు అప్పటి టీడీపీ ప్రభుత్వం ముక్కాం తీరానికి వెళ్లే దారిలో కొంగవానిపాలెం దగ్గర 36 ఎకరాలు ఇచ్చింది. అయితే అక్కడ ఎంఎస్ఎంఈ పార్కు అభివృద్ధి చేయకుండా గత ప్రభుత్వం నిలిపివేసింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 23 ఎకరాల్లో ఎంఎస్ఎంఈ పార్కుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇక్కడే ఫ్యాబ్రికేటింగ్, ఇంజినీరింగ్ పరిశ్రమలు ఏర్పాటు చేయనున్నారు. మరో 10 ఎకరాల్లో దివీస్ సంస్థ లాజిస్టిక్ హబ్ (వివిధ రకాల వస్తువులు నిల్వ చేసి ఎగుమతు లకు హబ్)గా కూడా ఉపయోగిస్తారు.భోగాపురం ఎయిర్‌పోర్ట్ విమానాశ్రయ ప్రాంతంలో కొందరు భూములు కొనుగోలు చేసి లేఅవుట్లు కూడా వేశారు. భోగాపురంతో పాటుగా ఆనందపురం, భీమిలి, పూసపాటిరేగ, తగరపువలస వంటి ప్రాంతాల్లో టౌన్‌షిప్‌ల నిర్మాణానికి రియల్టర్లు ఆసక్తి చూపిస్తు న్నారు. ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందని భావిస్తు న్నారు.. స్థానికులకు ఉద్యోగాలు వస్తాయంటున్నారు. మొత్తం మీద భోగాపురం విమానాశ్రయం ఏర్పాటుతో

# తెల్లవారుజామున రోడ్డు పక్కన పడి ఉన్న వింత ఆకారం.. దగ్గరికెళ్లి చూడగా!



కొత్తూరు : శ్రీకాకుళం జిల్లా కొత్తూరు మండలం వసప గ్రామంలో యువకుడు దారుణ హత్యకు గురయ్యాడు. ఆదివారం తెల్లవారుజామున గ్రామ సమీపంలోని ప్రధాన రహదారి పక్కన యువకుడు మృతదేహాన్ని స్థానికులు గమనించారు. మృతుడు అదే గ్రామానికి చెందిన లుకలాపు మిన్నారావు (20)గా గుర్తించి గ్రామంలోని మృతుడి కుటుంబసభ్యులకు సమాచారం ఇచ్చారు. వెంటనే సంచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలికి చేరుకున్నారు. మృతుడి ఒంటి పై షర్ట్ లేదు. కేవలం ఫ్యాంట్‌తో మాత్రమే మృతదేహం పడి ఉంది. యువకుడి తల వెనుక భాగంలో దేనితోనో కొట్టినట్టు బలమైన గాయాలు ఉన్నాయి. దీంతో యువకుడిది హత్యగానే పోలీసులు భావిస్తున్నారు. వేరే చోట యువకుడిని హత్య చేసి మృతదేహాన్ని రోడ్డుపక్కన పడేసి ఉండవచ్చని అనుమానిస్తున్నారు.తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు పోలీసులు. క్లూస్ టీమ్ ను రంగంలోకి దింపి ఆధారాలు సేకరిస్తున్నారు. యువకుడు మిన్నారావు శనివారం సాయంత్రం 7గంటలకు ఇంటి నుండి బయటకు వెళ్ళాడని రాత్రి 9 గంటల వరకు గ్రామంలో తిరుగుతూ స్థానికులకు కనిపించాడని మృతుడు తండ్రి బుడ్డడు చెబుతున్నారు.తమ కుమారుడు ఇంటికి వస్తాడని రాత్రంతా ఎదురు చూసామని కానీ రాలేదని తెల్లవారుజామున రోడ్డు పక్కన శవమై కనిపించాడని విలపిస్తున్నాడు. మృతుడు తల్లి సైతం కుమారుడి మరణ వార్త విని కన్నీరు మున్నీరుగా ఏడుస్తోంది. తమ బిడ్డను కడుపున పెట్టుకున్నవారికి తమలాంటి కడుపుకోతే వస్తాదని శాపనార్థాలు పెడుతోంది.యువకుడి దారుణ హత్య మండలంలో సంచలనం రేపుతుంది. వివాహేతర సంబంధం హత్యకు దారి తీసిఉండవచ్చన్న అనుమానాలు వినిపిస్తున్నాయి. మిన్నారావు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పోలీసులు కొత్తూరు హాస్పిటల్ కి తరలించారు. యువకుడు హత్యకు కారణాలు ఏంటి? హంతకులు ఎవరు అన్నదానిపై పోలిసులు అన్ని కోణాల్లోనూ లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. యువకుడు ఎక్కడెక్కడ తిరిగాడు, ఎవరెవరిని కలిశాడు అనేది ఆరా తీస్తూ వారిని విచారిస్తున్నారు. ఏడవ తరగతి వరకు చదువుకున్న మిన్నారావు.. తన తల్లిదండ్రులతోపాటు గ్రామంలో వ్యవసాయ కూలీగా జీవనం సాగిస్తున్నాడు. మిన్నారావు హత్యతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# ఏపీ ప్రజలకు బంపరాఫర్.. జస్ట్ రూ.100 కడితే చాలు భూముల రిజిస్ట్రేషన్, పూర్తి వివరాలివే



అమరావతి : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారసత్వ భూముల రిజిస్ట్రేషన్ ప్రక్రియను సులభతరం చేసింది! ఇకపై గ్రామ సచివాలయాల్లోనే ఈ రిజిస్ట్రేషన్లు జరుగుతాయి. తక్కువ ఫీజుతో ఆస్తిని వారసుల పేరు మీదకు మార్చుకోవచ్చు. రికార్డుల్లో మార్పులు వెంటనే జరుగుతాయి. గతంలో ఎదురైన సమస్యలకు చెక్ పెట్టేందుకు ప్రభుత్వం సరికొత్త విధానాన్ని తీసుకువచ్చింది. ఈ కొత్త విధానం ఎలా పనిచేస్తుందో తెలుసుకోవాలని ఉందా?ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారసత్వ భూముల రిజిస్ట్రేషన్ ప్రక్రియను మరింత సులభతరం చేసింది. ఈ మేరకు త్వరలో గ్రామ/వార్డు సచివాలయాల్లో వారసత్వ భూముల రిజిస్ట్రేషన్లు జరగనున్నాయి. దీని ద్వారా ఆస్తి యజమానులు చనిపోతే, వారి వారసులకు ఆ ఆస్తిని బదిలీ చేయడం సులభం అవుతుంది. నామమాత్రపు ఫీజుతో ఈ రిజిస్ట్రేషన్లు చేస్తారు. ఆస్తి విలువ రూ.10 లక్షల లోపు ఉంటే రూ.100, ఆ పైన ఉంటే రూ.1,000 స్టాంపు డ్యూటీగా చెల్లించాలి. ఈ మేకు సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం నిర్ధారించిన మార్కెట్ విలువ ప్రకారం ఈ రిజిస్ట్రేషన్‌లు జరుగుతాయి. సచివాలయాల్లో రిజిస్ట్రేషన్ చేయడం వల్ల భూముల రికార్డుల్లో మార్పులు వెంటనే జరుగుతాయి.చాలా మంది ఆస్తి యజమానులు చనిపోయిన తర్వాత.. వారి ఆస్తులను వారసులు తమ పేరు మీదకు మార్చుకోవడానికి ఇబ్బంది పడుతున్నారు. తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లినా పనులు సకాలంలో జరగడం లేదని ఫిర్యాదులు వస్తున్నాయి. గతేడాదిలో ప్రభుత్వానికి ఇలాంటి 55 వేల ఫిర్యాదులు వచ్చాయి. అందుకే, గ్రామ/వార్డు సచివాలయాల్లోనే ఈ రిజిస్ట్రేషన్ సేవలను అందుబాటులోకి తీసుకురానున్నారు. రాష్ట్రవ్యాప్తంగా గ్రామ/వార్డు సచివాలయాల ద్వారా మరణ ధ్రువీకరణ పత్రం , ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్లు ఇస్తారు.ఒకవేళ ఆస్తి యజమాని చనిపోయాక, వారసులు ఆస్తిని పంచుకోవడానికి అంగీకరిస్తే ( ఆస్తులను వారసులు భాగాలు చేసుకుని లిఖితపూర్వకంగా ఏకాభిప్రాయంతో వస్తే), డిజిటల్ అసిస్టెంట్ ద్వారా సచివాలయంలోనే రిజిస్ట్రేషన్ చేస్తారు. తక్కువ ఫీజుతో రిజిస్ట్రేషన్ చేయడం వల్ల చాలా మంది ముందుకు వస్తారని భావిస్తున్నారు. రిజిస్ట్రేషన్ పూర్తయిన వెంటనే భూముల రికార్డుల్లో వివరాలు నమోదు అవుతాయి.. దీనినే మ్యుటేషన్ అంటారు. అంతేకాకుండా, ఈ–పాస్‌బుక్ కూడా ఇచ్చి.. వారసులుగా ఉన్నవారి నుంచి ఈ–కేవైసీ తీసుకుంటారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇటీవల జరిగిన సమీక్షా సమావేశంలో కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు రెవెన్యూ శాఖ ఈ విధానం అమలుపై మార్గదర్శకాలు విడుదల చేస్తుంది. అనంతరం దీనికి అనుగుణంగా రిజిస్ట్రేషన్, స్టాంపుల శాఖ చర్యలు తీసుకుంటుంది. ఈ ప్రక్రియ పూర్తి కావడానికి కనీసం రెండు, మూడు నెలల సమయం పడుతుందని భావిస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో కూడా సచివాలయాల్లో రిజిస్ట్రేషన్లు చేపట్టినా సరే పెద్దగా వర్కౌట్కాలేదు. అయితే ఇప్పుడు కేవలం వారసత్వ భూముల రిజిస్ట్రేషన్లు మాత్రమే ప్రభుత్వం చేయనుంది. అయితే ఈ రిజిస్ట్రేషన్ ప్రక్రియ స్థానిక సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల పర్యవేక్షణలో జరుగుతుంది. అలాగే రిజిస్ట్రేషన్ ఎలా చేయాలనే అంశంపై డిజిటల్ అసిస్టెంట్లకు శిక్షణ ఇస్తారు.

# అరకు లోయలో సింహం పోలికలతో కుక్క.. చూస్తే స్టన్



అమరావతి : ప్రకృతి సహజ సిద్ధాంతాలకు కేరాఫ్ అడ్రస్ అరకు లోయ. వీకెండ్ కావడంతో పర్యాటకులు భారీగానే వచ్చారు.. ఎంజాయ్ లో సందడి చేస్తూ ఉన్నారు.. ఈ లోగానే ఒక్కసారిగా అనుకోని అతిథి ఆ ప్రాంతంలో కనిపించింది.. తాను కూడా సరదాగా అరకు టూర్ ట్రిప్ వేసింది. ఒక్కసారిగా కనిపించిన అనుకోని అతిథిని చూసేందుకు పర్యాటకులు పరుగులు తీశారు.. సింహం లాంటి ఆ అతిథితో సెల్ఫీలు ఫోటోలు తీసుకుంటూ సందడి చేశారు. కొంతమంది కాస్త భయపడినా.. ఎంచక్కా షేక్ హ్యాండ్ ఇస్తూ ఆప్యాయతగా పలకరించారు.. పర్యటకుల ఆప్యాయతకు ఆ అతిథి కూడా ఫిదా అయిపోయింది. వారితో సరదాగా సెల్ఫీలకు ఫోజిచ్చింది.ఎస్..! ఆ అతిథి ఎవరో కాదు టిబెటన్ మస్తీఫ్. సింహాన్ని పోలిన ఓ శునకం. తన యజమానితో పాటు సరదాగా షికారుకు వచ్చింది. అరకు లోయలో అటు ఇటు తిరుగుతూ సందడి చేసింది. యజమాని జీపు పైనుంచి అందరినీ పలకరించింది. ఒక్కానొక సమయంలో ఆ సునకాన్ని చూసిన జనం.. అది సింహం పిల్ల అయి ఉంటుందని భయపడ్డారు. కానీ అది శునకం అని తెలుసుకుని దగ్గరకు వెళ్లి విష్ చేశారు. సరదాగా షేక్ హ్యాండ్ ఇచ్చి సెల్ఫీలు తీసుకున్నారు. తనను చూసేందుకు ఆప్యాయంగా వచ్చిన పర్యాటకుల కోసం కూడా ఆ సునకం సరదాగా సెల్ఫీలకు ఫోజిచ్చింది. ఆ సునకం పేరు 'మస్తీఫ్ సుల్తాన్'. విశాఖకు చెందిన ఇషాక్ మదీనా వలి అనే వ్యక్తి మస్తీఫ్ సుల్తాన్ ను పెంచుకుంటూ ఉన్నాడు. అరకు పర్యటనలో భాగంగా తన ఓపెన్ టాప్ జీపులో వచ్చాడు. తనతోపాటు మస్తీఫ్ ను కూడా తీసుకొచ్చాడు. కూల్ క్లైమేట్ లో యజమాని విశాఖ మదీనా వలితో కలిసి అరకు లోయలో పర్యటించింది మస్తీఫ్ సుల్తాన్. అరకు లోయ పర్యాటక అందాలను ఆస్వాదిస్తూ కూల్ క్లైమేట్ లో ఎంజాయ్ చేసింది. తనను మెచ్చుకుంటూ తనకోసం వచ్చిన పర్యాటకులతో సరదాగా గడిపింది మస్తీఫ్ సుల్తాన్.

అది మామూలు శునకం కాదు..


టిబిటన్ మస్తీఫ్ అనేది హిమాలయాలు, టిబెటన్ పీఠభూమిలో పెరిగే ఒక పెద్ద కుక్క జాతి. చాలా బలంగా ఉంటుంది. ఎంత సాఫ్ట్ గా కనిపిస్తుందో.. అవసరమైతే ఆ స్థాయిలో విరుచుకుపడుతుంది. దూకుడు స్వభావం కలది. ఇటువంటి కుక్కలను మందలను కాపాడేందుకు సాధారణంగా చాలా చోట్ల పెంచుకుంటూ ఉంటారు. ఈ కుక్కలు చాలా తెలివైనవి. స్వతంత్రంగా ఉండేందుకు ఇష్టపడతాయి. అందుకే వాటికి ప్రత్యేకమైన శిక్షణ ఇస్తూ ఉంటారు. పరిమాణం పెద్దదిగాను.. చూసేందుకు సింహంలా కనిపిస్తుంది. ఎందుకంటే శరీరంతో పాటు ప్రధానంగా శిరస్సుపై మందపాటి వెంట్రుకలను కలిగి ఉంటుంది. బలమైన రక్షణ ప్రవృత్తిని కలిగి ఉంటాయి. స్వతంత్రంగా మొండిగా ఉండే స్వభావం ఉన్నప్పటికీ కాస్త శిక్షణ ఇస్తే విశ్వాసపాత్రుడుగా అంకితభావంతో పనిచేస్తాయి. దాని బరువు 90 నుంచి 150 పౌండ్ల వరకు ఉంటుంది. కండరాలు ధృఢంగా బలంగా ఉంటాయి. శక్తివంతమైన దవడలతో తనకు తాను రక్షించుకోవడంతోపాటు.. కాపలా చేసే క్రమంలో శత్రువుల నుంచి కాపాడేందుకు కీలకంగా ఉంటుంది.

# పల్లెల్లోనూ ఇంటర్నెట్ సేవలు.. కోటి ఇళ్లు టార్గెట్, మంత్రి కీలక ప్రకటన



అమరావతి: గ్రామీణ ప్రాంతాల్లోని పల్లెల్లోనూ ఇంటర్నెట్ సేవలు అందిస్తామని మంత్రి శ్రీధర్ బాబు వెల్లడించారు. తమ ప్రభుత్వం టి–ఫైబర్ ద్వారా కోటి ఇళ్లకు ఇంటర్నెట్ కనెక్షన్లు ఇవ్వాలని టార్గెట్‌గా పెట్టుకున్నామన్నారు. మారుమూల గ్రామాల్లోనూ సిలికాన్ వ్యాలీ టెక్నాలజీలు అందుబాటులోకి వస్తున్నాయని పేర్కొన్నారు. టి–ఫైబర్ ప్రాజెక్ట్ విద్య, వైద్యం, వ్యాపారం, ఈ–గవర్నెన్స్ సేవలను ప్రజలకు చేరువ చేయనుంది.తెలంగాణ ప్రభుత్వం టి–ఫైబర్ ద్వారా రాష్ట్రంలోని కోటి ఇళ్లకు ఇంటర్నెట్ కనెక్షన్ అందించాలని లక్ష్యంగా పెట్టుకుందని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు తెలిపారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల మధ్య డిజిటల్ అంతరాన్ని తగ్గించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఇంటర్నెట్ సేవలు అందుబాటులోకి రావడం ద్వారా విద్యార్థులు అంతర్జాతీయ విజ్ఞానాన్ని పొందుతున్నారని ూ× సంబంధిత సంస్థ 'పెర్‌ప్లెక్సిటీ' సహ–వ్యవస్థాపకుడు, %జజుూ% అరవింద్ శ్రీనివాస్ ఇటీవల 'ఎక్స్'లో ప్రశంసించారు. వాయిస్ మోడ్ ద్వారా రీసెర్చ్ అసిస్టెంట్‌ను ప్రశ్నలు అడిగి సందేహాలను నివృత్తి చేసుకుంటూ పాఠ్యపుస్తకాలకు మించిన విజ్ఞానాన్ని విద్యార్థులు పొందుతున్నారని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వానికి అరవింద్ శ్రీనివాస్ ప్రత్యేక అభినందనలు తెలిపారు.అరవింద్ శ్రీనివాస్ ప్రశంసలకు స్పందిస్తూ... మంత్రి శ్రీధర్‌బాబు కూడా 'ఎక్స్'లో ధన్యవాదాలు తెలిపారు. గత ఆగస్టులో తాను అరవింద్ శ్రీనివాస్‌ను కలిసినప్పుడు రాష్ట్ర ప్రభుత్వం కృత్రిమ మేధ కి ఇస్తున్న ప్రాధాన్యాన్ని, టి–ఫైబర్ ద్వారా మారుమూల పల్లెల్లోనూ ఇంటర్నెట్ సేవలు అందించేందుకు చేస్తున్న కృషిని వివరించినట్లు గుర్తు చేశారు. 'మా ప్రభుత్వ కృషి వల్ల అడవి శ్రీరామపూర్ వంటి ప్రాంతాల్లోని విద్యార్థులు కూడా 'పెర్‌ప్లెక్సిటీ %ూ×%' వంటి సిలికాన్ వ్యాలీ–గ్రేడ్ టెక్నాలజీలను యాక్సెస్ చేయగలుగుతున్నారు. డిజిటలీకరణలో గ్రామీణ–పట్టణ అంతరాన్ని తగ్గించడానికి తెలంగాణ కట్టుబడి ఉంది. మా పురోగతిని వేగవంతం చేయడంలో మాతో కలిసి పనిచేయాలని ఆహ్వానిస్తున్నా.' అని శ్రీధర్ బాబు వెల్లడించారు.టి–ఫైబర్ (తెలంగాణ ఫైబర్ గ్రిడ్) ప్రాజెక్ట్ రాష్ట్రంలోని ప్రతి ఇంటికి, ప్రభుత్వ కార్యాలయాలకు, వ్యాపార సంస్థలకు, విద్యాసంస్థలకు హై–స్పీడ్ బ్రాడ్‌బ్యాండ్ కనెక్టివిటీని అందించడమే లక్ష్యంగా పెట్టుకుంది. ఈ ప్రాజెక్ట్ ద్వారా గ్రామీణ ప్రాంతాలకు ఇంటర్నెట్ సేవలు అందుబాటులోకి రావడం వల్ల ఆన్‌లైన్ విద్య, రిమోట్ లెర్నింగ్ అవకాశాలు మెరుగుపడతాయి. విద్యార్థులు ప్రపంచ స్థాయి విజ్ఞానాన్ని పొందగలరు. టెలిమెడిసిన్ సేవలు అందుబాటులోకి వచ్చి, మారుమూల ప్రాంతాల ప్రజలకు వైద్య సేవలు మరింత చేరువవుతాయి. చిన్న వ్యాపారాలు ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లలో తమ కార్యకలాపాలను విస్తరించడానికి అవకాశం లభిస్తుంది. ఈ–గవర్నెన్స్ సేవలు ప్రజలకు మరింత సులభంగా అందుబాటులోకి వస్తాయి.

# వైజాగ్ కొకైన్ డ్రగ్స్ కేసులో వెలుగులోకి డాక్టర్.. మూడుకు చేరిన అరెస్టులు



విశాఖపట్నం: విశాఖపట్నంలో కలకలం రేపిన కొకైన్ కేసులో పోలీసుల దర్యాప్తు వేగం పుంజుకుంది. నిందితుల కాల్ డేటాను పోలీసులు విశ్లేషిస్తున్నారు. డ్రగ్ మాఫియాతో ఓ డాక్టర్‌కు ఉన్న లింకులపై పోలీసులు ఆరా తీస్తున్నారు. నిందితుడు థామస్ డైరి లో కీలక సమాచారం బయటకు వచ్చింది. ప్రధాన నిందితుడు అక్షయ్ కు హైదరాబాద్ తోనూ సంబంధాలు ఉన్నట్లు తెలుస్తుంది. హైదరాబాదులోనూ ఉద్యోగం చేస్తున్నట్టు పోలీసులు గుర్తించారు. గతంలో పలుమార్లు విశాఖకు అక్షయ్ డ్రగ్స్ దిగుమతి చేసినట్టు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. మాఫియాతో విశాఖలో లింకులున్న మరికొంతమంది ప్రమేయంపై పోలీసులు కూపి లాగుతున్నారు.విశాఖపట్నంలో తీవ్ర కలకలం సృష్టించిన కొకైన్ కేసులో వెలుగులోకి వచ్చిన డాక్టర్‌ను కమ్మెళ్ల కృష్ణ చైతన్య వర్మగా గుర్తించారు. డ్రగ్స్ మాఫియాతో సంబంధాలు ఉన్న డాక్టర్ కమ్మెళ్ల కృష్ణ చైతన్య వర్మను విశాఖ పోలీసులు అరెస్టు చేసారు. డ్రగ్స్ మాఫియాతో డాక్టర్‌కు లింకులున్నట్టు తేల్చారు. కూర్మన్నపాలెం ఏ ప్లస్ హాస్పిటల్ కు సీఈవోగా ఉన్నారు డాక్టర్ కృష్ణ చైతన్య. కొకైన్ కోసం 60 వేల రూపాయలు డాక్టర్ ఇచ్చినట్టు పోలీసులకు ఆధారాలు లభించాయి. డాక్టర్ కొకైన్ కు అలవాటు పడినట్టు పోలీసులు నిర్ధారణకు వచ్చారు. డాక్టర్ కృష్ణ చైతన్యను అరెస్టు చేసి కటకటాల వెనక్కు నెట్టారు.దీంతో ఈ కేసులో అరెస్టుల సంఖ్య మూడుకు చేరింది. మరి కొంతమంది పాత్ర పై పోలీసులు ఆరా తీస్తున్నారు. ఇప్పటికే సౌత్ ఆఫ్రికా థామస్, విశాఖకు చెందిన అక్షయ్ ని అరెస్టు చేసి. 25 గ్రాముల కొకైన్.. 3.6 లక్షల నగదు సీజ్ చేశారు. ఓ ఎలక్ట్రానిక్ వెల్డింగ్ మిషన్ తో పాటు.. కారును కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న నగదులో రూ.60 వేలు డాక్టర్ సమకూర్చినట్టు పోలీసులు నిర్ధారణకు వచ్చారు. నిందితులకు ఉన్న లింకులపై ఆరా తీస్తున్నరు పోలీసులు. ఢిల్లీకి చెందిన ప్రిన్స్, బుచ్చి అనే మరో ఇద్దరు నిందితుల కోసం కొనసాగుతున్న గాలిస్తున్నారు. తాజాగా ఇన్ కేసులో డాక్టర్ పాత్ర బయటపడడంతో విశాఖలో తీవ్ర కలకలం రేపుతుంది. డ్రగ్స్ కేసులో ఎంతటి వారి పాత్ర ఉన్న ఉపేక్షించేది లేద%శ్రీతీ% అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (తూర్పు సబ్–డివిజన్) కె. లక్ష్మణ మూర్తి తెలిపారు. కాగా రాష్ట్ర మాదకద్రవ్యాల నిరోధక విభాగం డేగ తో కలిసి నగర పోలీసులు సంయుక్తంగా నిర్వహించిన ఆపరేషన్‌లో శనివారం ఢిల్లీలో రూ.15 లక్షల విలువైన 25 గ్రాముల కొకైన్‌ను స్వాధీనం చేసుకున్న సంగతి తెలిసిందే. ఈ కేసులో దక్షిణాఫ్రికాలోని ప్రిటోరియాకు చెందిన సీతమ్మధారకు చెందిన అక్షయ్ అలియాస్ మున్నా (34), ప్రస్తుతం ఢిల్లీలో నివసిస్తున్న థామస్ జిమోన్ (30)లను ఇప్పటికే పోలీసులు అరెస్టు చేశారు.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNLISAM

# బెట్టింగ్‌లో డబ్బులు పోగొట్టుకొని ఓ సాఫ్ట్వేర్ ఇంజనీర్ ఆత్మహత్య

హైదరాబాద్: ఈజీమనీ వేటలో కొంతమంది ఆన్‌లైన్ గేమింగ్‌కి, బెట్టింగ్‌కి అడిక్ట్ అవుతున్నారు. లక్కు కలిసి వస్తుందనే ఆశతో లక్షల రూపాయలు బెట్టింగ్‌లకు తగలేస్తున్నారు. లక్కీ భాస్కర్ మాటదేవుడెరుగు.. అప్పుల్లోంచి కోలుకునే మార్గం కనబడక ఆత్మహత్యకు పాల్పడుతున్నారు. తాజాగా బెట్టింగ్ లో డబ్బులు పోగొట్టుకొని ఓ సాఫ్ట్వేర్ ఇంజనీర్ ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటన హైదరాబాద్‌లోని మధురానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఆంధ్ర ప్రదేశ్ పశ్చిమగోదావరి జిల్లాకు చెందిన పవన్ బేగంపేట్ లో ఓ సాఫ్ట్వేర్ సంస్థ లో పని చేస్తున్నాడు. అతని స్నేహితులతో పాటు ఎల్లారెడ్డి గూడాలోని ఓ బాయ్స్ హాస్టల్ లో ఉంటున్నాడు. హఠాత్తుగా సోమవారం ఉదయం బాత్రూంలో సూసైడ్ చేసుకున్నాడు. ఉదయం బాత్‌రూమ్‌లోకి వెళ్లిన పవన్ ఎంతకీ బయటికి రాకపోవడంతో స్నేహితులకు అనుమానం వచ్చి చూడగా అప్పటికే చనిపోయి ఉన్నాడు పవన్‌పవన్ సెల్‌ఫోన్ పరిశీలించడంతో బెట్టింగ్ యాప్ ల మెసేజ్ లు ఉన్నట్లు గుర్తించారు. ఇటీవలే పవన్ తండ్రి అప్పులు చెల్లించాడు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు మధురానగర్ పోలీసులు. పోస్టుమార్టం అనంతరం కుటుంబ సభ్యులకు మృతదేహం అప్పగించడంతో పశ్చిమగోదావరి జిల్లాకు తరలించారు. ఆన్‌లైన్ గేమ్‌లు కావొచ్చు.. బెట్టింగ్‌లు కావొచ్చు.. మొదట్లో చిన్న మొత్తంలో పెట్టి గెలుస్తారు. ఆ తర్వాత మెల్లి మెల్లిగా పోగొట్టుకుంటారు. పోయింది తిరిగి రాబట్టుకోవాలని మళ్లీ మళ్లీ ఆడుతారు. అదో విష వలయం. దానికి అడిక్ట్ అయితే అందులోంచి బయటపడటం అసాధ్యం. ఆ ఊబిలోంచి బయటపడలేకే పవన్ లాంటి యువకులు తనువు చాలిస్తున్నారు. బెట్టింగ్‌లకు అలవాటు పడి చావుని కొనితెచ్చుకోవడం సరికాదంటున్నారు నిపుణులు. తప్పులు ఒప్పుకుని దాన్నుంచి బయటపడాలంటున్నారు. అదే సమయంలో ప్రభుత్వాలు ఆన్‌లైన్ గేమింగ్, బెట్టింగ్ యాప్‌లను బ్యాన్ చేయాలంటున్నారు



# దళపతి విజయ్‌కి షాక్ ఇచ్చిన ప్రశాంత్ కిషోర్..!



న్యూఢిల్లీ : స్టార్ హీరో దళపత్తి విజయ్ పొలిటికల్ ఎంట్రీ ఇచ్చిన విషయం తెలిసిందే. తమిళగ వెట్రి కళగం (టీవీకే) పేరుతో పార్టీ స్థాపించి.. ముఖ్యమంత్రి అభ్యర్థిగా బరిలోకి దిగుతున్నారు. ఈ ఏడాది ఫిబ్రవరిలో జరిగిన టీవీకే రెండవ వార్షికోత్సవ కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా హాజరైన ప్రశాంత్ కిశోర్, విజయ్ నాయకత్వంలోని పార్టీకి పూర్తి మద్దతు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నట్లు ప్రకటించారు. తమిళనాడులో రాజకీయ మార్పు తేవడమే లక్ష్యంగా టీవీకే పని చేస్తోందని, అందుకు తన వ్యూహాత్మక మార్గదర్శకత ఇవ్వడానికి ముందుకు వచ్చారు. పార్టీ ఎన్నికల వ్యూహాల రూపకల్పనలో కీలకపాత్ర పోషిస్తూ, టీవీకేను రాష్ట్రంలో ప్రధాన శక్తిగా మార్చేందుకు ప్రయత్నిస్తున్నారు. అయితే కానీ అనూహ్యంగా పార్టీకి వ్యూహకర్తగా ఉన్న ప్రశాంత్ కిశోర్ (పీకే) ప్రస్తుతం తాత్కాలికంగా విరామం తీసుకున్నాడు. ఇది టీవీకే రాజకీయ వ్యూహాలపై తాత్కాలిక ప్రభావం చూపే అవకాశం ఉందని భావిస్తున్నారు. అయితే ప్రస్తుతం బీహార్ శాసనసభ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో, ప్రశాంత్ కిశోర్ తన సొంత రాష్ట్రంలోని 'జన్ స్వరాజ్ పార్టీ' అభ్యర్థులను బరిలోకి దించేందుకు జోరుగా ఏర్పాట్లు చేస్తున్నారు. దీంతో తమిళనాడులో టీవీకే ఎన్నికల వ్యూహాలపై సమయం కేటాయించలేని పరిస్థితి నెలకొంది. ఈ కారణంగా ఆయన తాత్కాలికంగా టీవీకే బాధ్యతల నుంచి తప్పుకున్నారు. నవంబర్ నాటికి పీకే తిరిగి బాధ్యతలు చేపడతారని అంచనాలు ఉన్నాయి. 2026లో జరగనున్న తమిళనాడు శాసనసభ ఎన్నికల ప్రణాళికలు రూపొందించనున్నారని చెబుతున్నారు.

# ఉంగరాలు, రత్నాలు అమ్మే ఓ బాబా రూ.100 కోట్లకు యజమాని!.. రంగంలోకి ఈడీ!



న్యూఢిల్లీ : ఉత్తరప్రదేశ్‌కు చెందిన జమాలుద్దీన్ అలియాస్ చాంగూర్ బాబా కొన్ని సంవత్సరాల క్రితం వరకు రోడ్లపై ఉంగరాలు, రత్నాలు అమ్ముకునేవాడు. ఇప్పుడు రూ.100 కోట్ల ఆస్తికి యజమానిగా తెలుస్తోంది. ఏటీఎస్ దర్యాప్తులో చాంగూర్ బాబా, అతని సంస్థలకు సంబంధించిన ఖాతాల్లో రూ.100కోట్లకు పైగా లావాదేవీలు జరిగినట్లు తేలింది. చాంగూర్ బాబా ఈ చర్యలపై ఏటీఎస్ వివరణాత్మక నివేదికను రూపొందించి ఈడీకి ఇచ్చింది. ఇప్పుడు ఈ కేసులో మనీలాండరింగ్ చట్టం కింద దర్యాప్తు జరగనున్నట్లు తెలుస్తోంది. ఉత్తరప్రదేశ్ ఏటీఎస్ అక్రమ మత మార్పిడి నెట్‌వర్క్‌ను నడుపుతున్న ఆరోపణలతో అరెస్టు చేసిన చాంగూర్ బాబా ఇతనే. కొన్నేళ్ల క్రితం ఉంగరాలు, రత్నాలు అమ్ముకునేవాడు. కేవలం ఐదారేళ్లలోనే ఒక విలాసవంతమైన భవనం, లగ్జరీ వాహనాలు, అనేక నకిలీ సంస్థలకు యజమాని అయ్యాడు. మధుపూర్ గ్రామంలోని కోఠి అతడి నెట్‌వర్క్ ప్రధాన స్థావరం. అక్కడి నుంచి చాంగూర్ బాబా మొత్తం నెట్‌వర్క్ పనిచేసేది. చాంగూర్ బాబా నెట్‌వర్క్‌కు చెందిన 14 మంది ప్రధాన సహచరుల కోసం ఏటీఎస్, ఎస్టీఎఫ్ బృందాలు గాలిస్తున్నాయి. ఇందులో అప్పటి జర్నలిస్టులు, ఇతర ప్రముఖులు కూడా ఉన్నారు. మహబూబ్, పింకీ హరిజన్, హాజిరా శంకర్, పైమాన్ రిజ్వీ, సగీర్ అనే ప్రధాన సహచరుల కోసం గాలిస్తున్నారు. వీరి అరెస్ట్‌తో ముఠా నెట్‌వర్క్ లోతైన రహస్యాలు బయటపడవచ్చు. ఈ ముఠాలోని పలువురు సభ్యులు అజమ్‌గఢ్, ఔరయ్యా, సిద్ధార్థనగర్ వంటి జిల్లాల నుంచి వచ్చారు. వారిపై గతంలోనే ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయి. మధుపూర్‌లో విలాసవంతమైన కోఠిని నిర్మించిన తర్వాత, చాంగూర్ బాబా అదే ప్రాంగణంలో డిగ్రీ కళాశాలను ప్రారంభించాలని యోచించాడు. ఇందుకోసం భవన నిర్మాణాన్ని కూడా ప్రారంభించాడు. ప్రస్తుతం అతని అరెస్టు, దర్యాప్తు కారణంగా అతని ప్రణాళికలు నిలిచిపోయాయి. ఉత్తరప్రదేశ్ ఏడీజీపీ (లా అండ్ ఆర్డర్) అమితాబ్ యశ్ మాట్లాడుతూ.. జమాలుద్దీన్ బాబా ఇప్పటివరకు 40 నుంచి 50 సార్లు ఇస్లామిక్ దేశాలకు ప్రయాణించాడని తెలిపారు. దర్యాప్తులో అతను బలరాంపూర్‌లో అనేక ఆస్తులను కూడా కొనుగోలు చేసినట్లు తేలింది. అతనిపై కేసు కూడా నమోదు చేయబడింది. ఉత్తరప్రదేశ్ ఏటీఎస్ దర్యాప్తు చేస్తోంది. ప్రస్తుతం ఈ కేసులో ఇద్దరిని అరెస్ట్ చేశారు. ఈ నెట్‌వర్క్ భారతదేశం అంతటా విస్తరించి ఉందని ఎస్టీఎఫ్ తెలిపింది. విదేశీ నిధులు ముఖ్యంగా గల్ఫ్ దేశాల నుండి వస్తున్నట్లు వెల్లడైంది. దీనిపై దర్యాప్తు జరుగుతోంది.

# 'పురమిత్ర'.. పాలనలో చంద్రబాబు మార్క్ కి ఇదే నిదర్శనం!

అమరావతి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సీఎంగా చంద్రబాబు బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి కూటమి ప్రభుత్వ పాలనలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రజలకు సురక్షితమైన, సౌకర్యవంతమైన పరిపాలన అందించడానికి శతవిధాల ప్రయత్నం చేస్తున్నారు. ఇప్పటికే గ్రామ పంచాయతీల స్థాయిలో ప్రజలకు ఎటువంటి సేవలు కావాలన్న వాట్సప్ ద్వారానే అందిస్తున్న ఏపీ ప్రభుత్వం, ఇప్పుడు పట్టణాలలో, నగరాలలో కూడా ప్రజల సమస్యల పరిష్కారానికి వేగంగా అడుగులు వేస్తోంది. నగరాలలో, పట్టణాలలో ఉన్న ప్రజల సమస్యలను పరిష్కరించడానికి ప్రజలు అధికారుల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా మొబైల్ ఫోన్ లోనే సమస్యను అధికారుల దృష్టికి తీసుకు వెళ్లే లాగా యాప్ ను అందుబాటులోకి తెచ్చింది. పురపాలక శాఖ పురమిత్ర యాప్‌ను ప్రజలందరికీ అందుబాటులోకి తెచ్చి సమస్యల సాకారానికి కృషి చేస్తోంది . దీంతో సమస్య పరిష్కారం కోసం ఏపీ ప్రజలు అధికారుల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదని ప్రభుత్వం భావిస్తోంది. యాప్‌ను డౌన్ లోడ్ చేసుకుని స్మార్ట్‌ఫోన్‌తో అక్కడి సమస్య తీవ్రత తెలిసేలా అప్‌లోడ్ చేస్తే 24 గంటల వ్యవధిలో సమస్యను పరిష్కరించేందుకు సిబ్బంది నేరుగా అక్కడికి వచ్చి సమస్యను పరిష్కరించి వెళతారు. పెద్ద పెద్ద సమస్యలైతే మూడు రోజుల నుంచి రెండువారాల్లో పరిష్కరిస్తున్నారు. ఈ ఏడాది మార్చి 15న యాప్‌ను ప్రారంభించారు. గడువులోగా సమస్య పరిష్కారం కాకపోతే అందుకు అధికారులదే బాధ్యత. కాబట్టి ఈ యాప్ ద్వారా సమస్యలను తెలియజేసిన వారికి, వాటిని పరిష్కరించటంలో అధికారులు అలసత్వం చూపించే అవకాశం లేదు. ఇప్పటి వరకు 95 శాతం సమస్యలు గడువులోగా పరిష్కారమయ్యాయని సమాచారం. కనుక ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉంటున్నవారు పట్టణ ప్రాంతాలలో ఉన్న సమస్యలను పరిష్కరించడం లేదని లబోదిబోమనకుండా పురమిత్ర యాప్ ద్వారా సమస్యకు సంబంధించిన తీవ్రతను తెలియజేస్తూ ఫోటోలు అప్లోడ్ చేసి, సమస్యను అధికారుల దృష్టికి తీసుకుపోతే సమస్యకు పరిష్కారం త్వరితగతిని లభిస్తుంది. ఈ పుర మిత్రా యాప్ ను స్మార్ట్‌ఫోన్లలో ప్లే స్టోర్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. యాప్ డౌన్‌లోడ్ పై అధికా రులు పట్టణాలు, నగరాల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తు న్నారు. ఈ యాప్ వినియోగం పెరిగితే ప్రజలకు సేవలు అందించటం కూడా సులువు అవుతుందని భావిస్తుంది ప్రభుత్వం.




# టీడీపీ సీనియర్ నేతకు గవర్నర్ పదవి - ఏరి కోరి ఎంపిక..!



అమరావతి : ఏపీ రాజకీయాల్లో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. ఎన్డీఏ భాగస్వామిగా ఉన్న టీడీపీకి మరో కీలక పదవి ఇవ్వాలని బీజేపీ అధినాయకత్వం ఆలోచన చేస్తోంది. ఈ మేరకు టీడీపీకి ఇప్పటి కే సమాచారం ఇచ్చింది. ఏపీలో బీజేపీ కోరుకున్న విధంగా రాజ్యసభ సీట్ల కేటాయింపులో సహకరిం చిన టీడీపీకి.. గతంలో ఇచ్చిన హామీ మేరకు గవర్నర్ పదవి ఇవ్వాలని బీజేపీ నిర్ణయించింది. ఈ మేరకు టీడీపీ నుంచి ఇద్దరు పేర్లు పరిశీలనలో ఉండగా..పార్టీ సీనియర్ నేతకు అవకాశం దక్కను న్నట్లు తెలుస్తోంది. ఎన్డీఏ కూటమిలో టీడీపీ కీలక భాగస్వామిగా ఉంది. త్వరలో కేంద్రం కొత్త గవర్నర్ల నియామకం చేపట్టేందుకు సిద్ధమైంది. ఈ మేరకు కసరత్తు ప్రారంభించింది. బీహార్ తో పాటుగా త్వరలో మరో మూడు రాష్ట్రాల్లో ఎన్నికలు జరగనున్నాయి. దీంతో.. పార్టీలో జాతీయాధ్యక్షుడు మొదలు.. అన్ని నియామకాల విషయంలో బీజేపీ వ్యూహాత్మక నిర్ణయాలు తీసుకుంటోంది. మిత్రపక్షాలకు సైతం గవర్నర్లు.. కేంద్ర మంత్రివర్గ విస్తరణలో ప్రాధాన్యత ఇవ్వాలని భావిస్తోంది. 2014-19 కాలంలో నే టీడీపీకి నాడు గవర్నర్ పదవి పైన బీజేపీ హామీ ఇచ్చింది. అయితే, ఆ తరువాత రాజకీయంగా చోటు చేసుకున్న పరిణామాలతో టీడీపీ ఎన్డీఏ నుంచి బయటక వచ్చేసింది. ఫలితంగా నిర్ణయం అమలు కాలేదు. గతంలో ఇచ్చి అమలు చేయని హామీ ఇప్పుడు పూర్తి చేసేందుకు బీజేపీ నాయకత్వం నిర్ణయం తీసుకుంది. గవర్నర్ పదవి ఆఫర్ కేంద్రం నుంచి టీడీపీకి ఆఫర్ అందింది. టీడీపీ నుంచి పేరు సూచించాలని చంద్రబాబును కోరినట్లు సమాచారం. టీడీపీ నుంచి ఎవరికి చంద్రబాబు గవర్నర్ పేరు సూచిస్తారనేది పార్టీలో చర్చ జరుగుతోంది. టీడీపీ నుంచి ఇద్దరి పేర్లు ప్రముఖంగా రేసులో ఉన్నట్లు తెలుస్తోంది. రేసులో సీనియర్ నేతలు అశోక్ గజపతిరాజు, యనమల ఉన్నట్లు సమా చారం. ఈ ఇద్దరిలో ఒకరి పేరును చంద్రబాబు ఎంపిక చేసే అవకాశం ఉంది. అశోక్ గజపతి రాజు, యనమల తొలి నుంచి టీడీపీలో కీలకంగా వ్యవహరించారు. చంద్రబాబుకు తోడుగా నిలిచారు. ఇద్దరూ అసెంబ్లీ స్పీకర్లుగా..ఆర్దిక మంత్రులుగా వ్యవహరించారు. అశోక్ గజపతి రాజు కేంద్రంలో నూ టీడీపీ మంత్రిగా పని చేసారు. ప్రస్తుత ప్రభుత్వం లో ఇద్దరికీ ప్రాతినిధ్యం లేదు. అశోక్ గజపతి రాజు, యనమల కుమార్తెలు టీడీపీ ఎమ్మెల్యేలుగా గెలుపొందారు. ఈ మధ్యనే యనమల మండలి సభ్యుడుగా పదవీ విరమణ చేసారు. తనకు రాజ్యసభకు అవకాశం ఇస్తే కొన సాగుతానని.. లేకపోతే, రాజకీయాల నుంచి రిటైర్ అవుతానని యనమల స్పష్టం చేసారు. ఇక, అశోక్ గజపతి రాజుకు గవర్నర్ పదవి ఇస్తే..యనమలకు రాజ్యసభ అవకాశం దక్కుతుందని పార్టీ నేతలు అంచనా వేస్తున్నారు. తెలుగు రాష్ట్రాల నుంచి గత పదేళ్ల కాలంలో విద్యాసాగర రావు, బండారు దత్తాత్రేయ, కంభంపాటి హరిబాబు, ఇంద్రసేనా రెడ్డికి గవర్నర్ పదవులు దక్కాయి. కాగా, టీడీపీలో ముఖ్య నేతగా.. వివాదారహితుడుగా పేరున్న అశోక్ గజపతి రాజుకు గవర్నర్ పదవి దాదాపు ఖాయమని పార్టీ నేతల సమాచారం. అనూహ్య పరిణామాలు చోటు చేసుకుంటే మినహా మార్పు జరిగే అవకాశం లేదు. అయితే, సీఎం చంద్రబాబు పార్టీలో చర్చించిన తరువాత అధికారికంగా నిర్ణయం వెల్లడించే అవకాశం ఉంది.

# లోకేష్‌తో కేటీఆర్ మంత్రాంగం- అనూహ్య ప్రతిపాదన..!

అమరావతి : తెలంగాణ రాజకీయాల్లో కీలక పరిణామం. రాష్ట్రంలో పట్టు కోసం మూడు ప్రధాన పార్టీలు పోటీ పడు తున్నాయి. వరుసగా పథకాల అమలు ద్వారా స్థానిక సంస్థల వేళ ఏకపక్షంగా గెలుపే లక్ష్యంగా అధికార కాంగ్రెస్ అడుగులు వేస్తోంది. బీఆర్ఎస్ తమ బలం తగ్గించుకోలేదని నిరూపించుకునేలా వ్యూహాలు సిద్దం చేస్తోంది. బీజేపీ కొత్త ప్రణాళికలతో సమాయత్తం అవుతోంది. ఇదే సమయంలో ఏపీ మంత్రి లోకేష్ తో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రహస్యంగా భేటీ అయ్యారనే ప్రచారం కీలక మలుపుగా మారింది. ఇంతకీ ఏం జరిగిందీ... రెండు పార్టీల అజెండా ఏంటి...బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఏపీ మంత్రి నారా లోకేష్ తో రహస్యంగా భేటీ అయ్యారని కాంగ్రెస్ నేత సామా రామ్మోహన్ రెడ్డి ఆరోపించారు. తాము ఏపీతో బనకచర్ల పైన పోరాటం చేస్తుంటే కేటీఆర్ ఎందుకు కలిసారో చెప్పాలని డిమాండ్ చేసారు. కేటీఆర్ తాను లోకేష్ తో కలిసిన విషయం పైన స్పందిస్తే.. తాను మిగిలిన విషయాలు వెల్లడించేందుకు సిద్దంగా ఉన్నానని చెప్పుకొచ్చారు. కాగా, సామా కామెంట్స్ పైన ఇప్పటి వరకు కేటీఆర్ క్యాంపు నుంచి స్పందన రాలేదు. కాగా.. త్వరలో జరిగే జూబ్లీహిల్స్ బై పోల్ ఇప్పుడు బీఆర్ఎస్ కు ప్రతిష్ఠాత్మకంగా మారుతోంది. ఈ ఎన్నికలో టీడీపీ పోటీ చేస్తుందనే ప్రచారం వేళ.. తాజాగా లోకేష్ తో కేటీఆర్ భేటీ ప్రచారం మరింత ఉత్కంఠగా మారింది. బీఆర్ఎస్ సిట్టింగ్ ఎమ్మెల్యే గోపీనాథ్ మరణంతో ఉప ఎన్నిక అనివార్యంగా మారింది. కంటోన్మెంట్ తరహాలోనే ఇక్కడా విజయం సాధించాలని కాంగ్రెస్ నేతలు భావిస్తున్నారు. సిట్టింగ్ సీటు దక్కించుకోవాలని బీఆర్ఎస్ ప్రయత్నిస్తోంది. బీజేపీ ఎన్డీఏలో భాగ స్వాములుగా ఉన్న టీడీపీ - జనసేన మద్దతుతో సత్తా చాటాలని ప్రయత్నాలు చేస్తోంది. ఇక, టీడీపీ ఇక్కడ ఉన్న సామాజిక సమీకరణాలు. .బలా బలాలతో తామే పోటీ చేయాలనే ఆలోచనతో ఉన్నట్లుగా ప్రచారం సాగుతోంది. కాగా, ఇప్పుడు కేటీఆర్ టీడీపీ నేత లోకేష్ తో కొత్త ప్రతిపాదన చేసినట్లు పార్టీ నేతల సమాచారం. గోపీనాథ్ తొలి సారిగా 2014 లో టీడీపీ నుంచే గెలుపొందారు. గోపీనాథ్ మరణం సమయంలోనూ లోకేష్ నివాళి అర్పించారు. గోపీనాథ్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. కాగా, ఇప్పుడు తాము గోపీనాథ్ కుటుంబ సభ్యులకే సీటు ఇస్తున్న వేళ టీడీపీ నుంచి పోటీ లేకుండా సహకారం కోరేందుకు కేటీఆర్ ప్రయత్నం చేసినట్లు తెలుస్తోంది. అయితే, లోకేష్ నేరుగా కేటీఆర్ ను కలిసేందుకు సుముఖత వ్యక్తం చేయలేదని చెబుతున్నారు. టీడీపీ తోనూ గోపీనాథ్ కుటుంబ సభ్యులకు సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. దీంతో.. ఇప్పుడు ఈ సీటు ను గెలుచుకునే క్రమంలో కేటీఆర్ ఈ ఆలోచన చేసినట్లు చెబుతున్నారు. అయితే.. జూబ్లీహిల్స్ పోటీ విషయంలో టీడీపీ తుది నిర్ణయం ఏంటనేది స్పష్టత రావాల్సి ఉంది.



# Radical Currents and Muslim Youth in India

In the complex tapestry of India's religious and social fabric, two influential Islamic movements — Jamaat-e-Islami and Tablighi Jamaat — are drawing increased scrutiny for their role in shaping the worldview of young Indian MuslimsIn the intricate mosaic of India's religious landscape, Muslim organisations play a significant role in shaping identities, beliefs, and communal behaviour. Among them, Jamaat-e-Islami and Tablighi Jamaat have historically positioned themselves as Islamic revivalist movements. While they publicly disavow violence, concerns are growing over how their ideological frameworks and influence networks may be radicalising segments of Muslim youth in India.This article aims to unpack the mechanisms, narratives, and patterns through which these groups operate, as well as how their doctrines can lean towards exclusivism, isolationism, and even extremism.

From Spiritual Revival to Political Agenda

The Jamaat-e-Islami (JeI), founded in 1941 by Abul A'la Maududi, is not merely a religious movement. It is based on a political interpretation of Islam, aiming to establish an Islamic state governed by Sharia. While banned in Jammu & Kashmir, JeI continues to operate across India, student organisations, and civil society under various names and fronts. Tablighi Jamaat, on the other hand, is ostensibly apolitical and inward-looking, focusing on personal piety and Islamic evangelism (dawah).But its brand of Islam — rigid, Deobandi-based, and anti-modernist — discourages pluralism and instils a worldview where religious identity trumps national identity. It is often accused of building echo chambers that alienate youth from mainstream society. Though the two groups differ in method — JeI being politically charged, and Tablighi Jamaat spiritually intense — both promote binary, us-versus-them narratives that breed alienation.

Campus Footprints and Student Influence

One of Jamaat-e-Islami's most visible arms is its student wing. While presenting itself as a platform for education and social justice, the student wing often mirrors Jamaat's ideological undertones — opposing secularism, glorifying Islamic governance, and reinforcing communal identity. Across campuses in Kerala, West Bengal, and Delhi, JeI's student wing has cultivated an ideologically regimented cadre that sees modern politics and Western liberalism as antithetical to Islam.These young recruits are often introduced subtly to anti-democratic ideas under the guise of "intellectual Islam." Tablighi Jamaat, meanwhile, maintains a low-profile but deep network of young followers who are trained through chillas (40-day missionary tours). Youths are encouraged to abandon regular education or jobs, isolate themselves from "non-Islamic environments", and dedicate their lives to purifying the ummah. The emphasis on blind obedience, uniform dress codes, and rigid gender segregation is an early form of ideological radicalisation.

**Alienation, and Gateway Radicalism**

Both groups are non-violent in stated strategy, but that does not mean they are non-radical. The radicalisation process is not always about violence; it's about the creation of a mindset that normalises separatism, rejection of constitutional values, and distrust of the "other."Many young Muslims drawn to these groups begin to question:– democratic participation– secular education — coexistence with other faiths — integration into India's plural society.In doing so, a space is created where more radical elements can easily recruit. Indeed, various intelligence reports in the past have noted that individuals involved in terror plots or who later joined ISIS had a background of association with such ideological groups. For example, in Jammu and Kashmir, JeI has been accused of ideological indoctrination that later led to militancy. While the group

# Ethanol and Biofuel Revolution under PM Modi: India's Green Energy Leap

Ethanol is no longer just an alternative fuel—it is a symbol of India's commitment to sustainability, innovation and inclusive growth. As the world searches for practical climate solutions, India is offering a blueprint: a model where energy, ecology, and economy move forward togetherIndia's journey towards energy self-reliance has witnessed a transformative chapter under the dynamic leadership of Prime Minister Narendra Modi. A nation that was once heavily dependent on crude oil imports is now emerging as a global torchbearer in the biofuel revolution. Through a series of well-crafted policy reforms, strategic investments, and forward-looking initiatives, the Modi government has not only strengthened India's energy security but has also empowered rural communities, reduced foreign dependence, and elevated the country's position in the global clean energy map.

The Need for Ethanol and Biofuels

India is one of the fastest-growing economies in the world and the third-largest consumer of primary energy after the United States and China. With its share in global energy consumption expected to double by 2050, the country's rising demand poses significant challenges. Over 87 per cent of India's crude oil needs are imported, exposing the economy to volatile global prices and geopolitical uncertainties. Furthermore, the excessive use of fossil fuels leads to increased carbon emissions and environmental degradation, resulting in rising health concerns.To secure its energy future, India needed a sustainable, indigenous alternative. Ethanol blending with petrol has emerged as a potent solution. Ethanol, derived primarily from sugarcane and other biomass sources, reduces carbon emissions, saves foreign exchange, and boosts rural income. While the practice of ethanol blending was first introduced in 2001 during the Atal Bihari Vajpayee government, it remained stagnant under successive UPA regimes. It was only after 2014 that the Narendra Modi-led government accelerated this initiative, transforming it into a national movement.

Bold Reforms and a Clear Roadmap

The Modi government's approach has been defined by clarity of vision, speed of implementation, and unwavering commitment to clean energy. The National Biofuel Policy was comprehensively amended in 2018 to include more feedstocks for ethanol production. It advanced the target of 20 per cent ethanol blending in petrol from 2030 to 2025 to align with India's vision of energy self-reliance.This amended policy also aimed to promote the production of biofuels under the Make in India programme by including units located in Special Economic Zones and Export Oriented Units. It allowed for the controlled export of biofuels and introduced critical administrative reforms, such as restructuring the National Biofuel Coordination Committee to ensure dynamic implementation.\A detailed roadmap was formulated to guide ethanol blending. The government ensured favourable procurement pricing under the Ethanol Blended Petrol (EBP) Programme. The Goods and Services Tax on ethanol for blending was reduced to five per cent, making it financially attractive for producers and consumers alike. Changes were also made to the Industries (Development and Regulation) Act, 1951, to facilitate the free Inter-State movement of ethanol, removing bureaucratic bottlenecks. A dedicated interest subvention scheme was introduced to expand ethanol production capacity by supporting the financial needs of distillers and entrepreneurs.

From Targets to Tangible Results

The results of these initiatives have been outstanding. Ethanol blending increased from 188 crore litres in 2018-19 to more than 700 crore litres in 2023-24. The blending percentage rose from five per cent to approximately 14.6 per cent during the same period. The initial target was not only achieved ahead of schedule but was followed by an ambitious target of 20 per cent blending by 2025. As of January 2025, India has already achieved around 19 per cent blending and is on track to reach 20 per cent blending ahead of the October target date.The implementation of the E20 programme is expected to save around 4 billion USD annually in crude oil imports. More importantly, this success has already led to a crude oil substitution of about 193 lakh metric tonnes and saved foreign exchange worth over Rs1.13 lakh crore in the last decade.

Strengthening the Rural Economy

One of the most transformative effects of the ethanol push has been on rural India. Farmers are now seeing ethanol production as a new income avenue. Crops such



as sugarcane, maize, and agricultural residues are being utilised not just for food but also for fuel. The increased demand has led to massive investments in distilleries and agro-processing units, generating rural employment and reducing migration.Between 2014 and 2024, Rs 87,558 crore has been disbursed to farmers, while distillers have been paid Rs 1.45 lakh crore. The "Pradhan Mantri - Jaiv Indhan - Vatavaran Anukool fasal awashesh Nivaran Yojana", shortly called PM-JI-VAN Yojana, modified in August 2024 and extended till 2029, now includes advanced biofuels made from agricultural waste, forestry residues, Syngas, and algae. This has further strengthened the agro-economy and promoted the idea of a circular economy in rural areas.

Health and Environmental Benefits

The ethanol revolution is not just about economic gains; it is a step forward in improving public health and environmental sustainability. Vehicular emissions are a major contributor to urban air pollution, which causes respiratory diseases and impacts quality of life. By blending ethanol with petrol, India is significantly reducing carbon emissions and urban pollution. It is a proactive measure that addresses both climate change and public health concerns in India's rapidly growing cities.

The Biofuel Alliance

India's biofuel success has not gone unnoticed on the global stage. During its G20 presidency, India led the formation of the Global Biofuels Alliance (GBA). The Alliance now includes 28 countries and 12 international organisations. It aims to transform waste into wealth, foster international cooperation, and establish global standards for biofuel development. This is a monumental diplomatic and environmental achievement that underscores India's leadership in clean energy.

Achievements under PM Modi

The ethanol revolution is part of a broader, holistic green energy strategy spearheaded by Prime Minister Modi. India has increased its solar power capacity 32 times, becoming the third-largest solar power producer in the world. The country's clean energy capacity has grown from 76.38 GW in 2014 to 228.28 GW in 2025, making it the fourth-largest in the world. The Bhadla Solar Park in Rajasthan is now the world's largest solar park with a capacity of 2,245 MW.Under the UJALA scheme, 36.87 crore LED bulbs have been distributed, resulting in energy savings and a major reduction in CO2 emissions. PM-KUSUM is solarising 49 lakh agricultural pumps, further strengthening India's commitment to clean agriculture.The GOBARdhan scheme, launched under the Swachh Bharat Mission, is converting cattle dung and agricultural waste into biogas and organic manure. It is empowering gram panchayats and rural entrepreneurs while supporting environmental sustainability.India has also made remarkable progress in conservation. The number of Ramsar sites has increased from 26 in 2014 to 85 in 2025. Thirteen beaches in India have received the prestigious Blue Flag certification. The village of Palli in Jammu and Kashmir has been declared India's first carbon-neutral panchayat. The "Ek Ped Maa Ke Naam" campaign led to the planting of over 142 crore trees, reflecting the Modi government's commitment to environmental stewardship.

A Vision Realised, A Future Secured

The ethanol revolution in India is a shining example of what determined leadership and clear vision can achieve. What began under Atal Bihari Vajpayee as a promising idea lay dormant for years until Prime Minister Narendra Modi reignited the mission with full force and national purpose. Today, ethanol is not just fuel; it is a symbol of self-reliance, rural empowerment, environmental commitment, and national pride.The world is now looking at India not as a follower but as a leader in clean energy. With bold steps, structured policies, and unwavering determination, the Modi government has transformed India's energy story from vulnerability to strength, from dependence to innovation. This is New India, powered by the spirit of sustainability and led by a government that believes in delivering for today while securing for tomorrow.

# Income Inequality in India is Worse Than During British Rule ?

Income inequality in India has become a major concern with reports suggesting that it is now worse than the disparities seen during British colonial rule. A recent analysis by financial analyst Hardik Joshi, shared on LinkedIn, highlights that the richest 1% of the Indian population now controls more than 40% of the country's wealth. In comparison, the bottom 50% of the population holds a mere 6.4%. This growing disparity is concerning, with the top 10% earning over 57.7% of the national income.

Factors Contributing to the Growing Wealth Gap

Several factors are contributing to the widening income inequality in India:

1. Tax Policies: Current tax systems often benefit the wealthiest individuals and corporations, leaving the poor with limited resources.
2. Weak Labor Rights: Lack of strong labor protections leaves workers vulnerable, further escalating economic disparity.
3. Corporate Consolidation: The rise of large corporations has stifled small businesses, making it harder for them to thrive.
4. Real Estate and Stock Market: Wealth generated from real estate and stock markets primarily benefits the affluent, as they have existing capital to invest.
5. Political Influence: Wealthy individuals often influence political decisions, preventing reforms that could reduce inequality.



According to Joshi, the widening wealth gap is not an accident but a result of policies designed to favor the rich. These policies allow the affluent to fund elections, shape media narratives, and lobby against wealth redistribution.hat Can Be Done?

Joshi argues that India's issue is not poverty but the unfair distribution of wealth. To tackle this, the country needs a political will to enforce wealth taxes, strengthen labor rights, and invest in public services like healthcare and education. By limiting corporate concentration, the wealth gap can be reduced, ensuring a more equitable society for future generations.

## Trump Celebrates Historic "One Big Beautiful Bill" for America!



During the Independence Day event at the White House, US President Donald Trump enacted the "One Big Beautiful Bill" into law. This followed the House of Representatives' approval of the bill, marking a significant legislative achievement for President Trump. The bill includes major tax reductions, spending cuts, and substantial investments in border security.President Trump expressed gratitude towards Senate Majority Leader John Thune and House Speaker Mike Johnson for their roles in passing the bill through Congress. He praised them as an unbeatable team. The legislation was described by White House press secretary Karoline Leavitt as a comprehensive reflection of Trump's campaign promises and a triumph for Americans.The House Republicans voted to approve Trump's extensive package on Thursday afternoon. This package includes tax cuts, federal spending reductions, and increased funding for both the Pentagon and border security. The Senate had already passed the bill earlier in the week.Trump celebrated the passage of this legislation, calling it the start of America's "new Golden Age." He announced a signing celebration at the White House, inviting all Congress members to join in commemorating both Independence Day and this legislative milestone.In his statement on Truth Social, Trump declared that Americans would become "Richer, Safer, and Prouder" than ever before. He thanked Speaker Mike Johnson, Senate Majority Leader John Thune, and Republican members of Congress for helping fulfill promises made to the American people. "The Republicans in the House of Representatives have just passed the 'ONE BIG BEAUTIFUL BILL ACT.' Our Party is UNITED like never before, and our Country is 'hot.' We are going to have a Signing Celebration at the White House tomorrow, at 4 P.M. EST. All Congressmen/women and Senators are invited. Together, we will celebrate our Nation's Independence and the beginning of our new Golden Age," Trump wrote on Truth Social on Friday.Trump emphasized that together they could achieve what seemed impossible less than a year ago. He concluded by stating that they would continue working towards more victories for America. "The people of the United States of America will be Richer, Safer, and Prouder than ever before. Thank you to Speaker of the House Mike Johnson, Senate Majority Leader John Thune, and all of the wonderful Republican Members of Congress who helped us deliver on our Promises, and so much more. Together, we can do things that were not even imagined possible less than one year ago. We will keep working, and winning congratulations America!" he added.

## Crorepati Battle: How AP Beat Telangana?



After the bifurcation of Andhra Pradesh and Telangana, the fiscal matters and also the individual asset holder classes had also largely separated. This is again to be understood from the fact that the number of individual crorepatis in Andhra Pradesh are largely higher than that of Telangana.Coming to the latest information that has surfaced on social media regarding the taxation numbers and assessment of individual fiscal policy, Andhra Pradesh has significantly more crorepatis than Telangana.While Andhra Pradesh has 5340 crorepatis who have more than Rs 1 crore with them, Telangana has just 1260. It must be noted that Andhra Pradesh is nearly 4 times more powerful than Telangana in this bracket of individual assets.The natural expectation is that Telangana has significantly higher fiscal boost than Andhra Pradesh, considering the fact that it has a global city in the form of Hyderabad.However, that is not even remotely the case as it appears that Andhra Pradesh people still hold the baton over Telangana. While this might not obviously constitute a direct comparison between the two states, the difference in the number is obviously grabbing the attention here.Coming to the national level, Maharashtra has over 1.24,00,000 people who have more than Rs 1 crore with them. This is the highest tally for any state in the country and understand the episode due to the fact that Mumbai is the financial capital of India.It can also be noted that Delhi has 20,500 people in this bracket while Uttar Pradesh has 24,000 of them.

## Air India Chaos: Bargain Fare Turns into 72-Hour Travel Nightmare



Flying with Air India is becoming a test of patience and disbelief. A passenger who booked a flight from Delhi to Washington D.C. on July 2 experienced this firsthand. He thought he found a bargain during a rare fare sale, but it turned into a lesson on Air India's dysfunction.The journey began with some promise as the check-in was smooth, and the flight took off just 15 minutes late. However, issues soon emerged. The in-flight entertainment system was not working, and the alternative was an inadequate streaming service for personal devices. Frustrated, the passenger attempted to sleep.

Technical Glitches and Cancellations

During a scheduled stop in Vienna for crew change and refueling, things took a turn for the worse. A technical glitch required a shutdown and reboot, which was supposed to take 20 minutes but extended to nearly an hour before the flight was cancelled altogether.Passengers were left confused and distressed, especially those who were elderly and couldn't understand English. There were no Air India staff available to assist them during this chaotic situation.


Accommodation Woes

The absurdity continued with manual record-keeping using pen and paper in 2025. Of the promised 200 hotel rooms, only 25 were provided. Most travelers had to sleep in the terminal on foldable beds. Meals were limited to €15 to €20 coupons at expensive airport restaura nts.After 24 hours, the traveler was rebooked on Emirates and reached Washington 72 hours later, missing one of his checked bags. To add insult to injury, his return flight was rescheduled a day earlier without any notification.

Lack of Accountability

Air India's service model appears plagued by broken planes, absent staff, and zero accountability. Even at discounted rates, enduring such chaos is hardly worth it.This experience highlights why Air India remains synonymous with dysfunction despite offering deals that seem appealing at first glance.







# అతని వల్లే ఈ ఘోర పరాజయం: బెన్ స్టోక్స్



టీమిండియా కెప్టెన్ శుభ్‌మన్ గిల్ అసాధారణ బ్యాటింగ్‌తోనే రెండో టెస్ట్‌లో ఓటమిపాలయ్యామని ఇంగ్లండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ అన్నాడు. రెండు ఇన్నింగ్స్‌ల్లో అతను సుదీర్ఘ బ్యాటింగ్ చేయడంతో తమ బౌలర్లు, ఫీల్డర్లు అలసిపోయారని, ఎంత పుంజుకునే ప్రయత్నం చేసినా సాధ్యం కాలేదని చెప్పాడు. ఐదు టెస్ట్‌ల అండర్సన్-సచిన్ ట్రోఫీలో భాగంగా ఎడ్జ్‌బాస్టన్ వేదికగా జరిగిన రెండో టెస్ట్‌లో టీమిండియా 336 పరుగుల భారీ తేడాతో విజయం సాధించింది. 608 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన ఇంగ్లండ్ రెండో ఇన్నింగ్స్‌లో 271 పరుగులకే ఆలౌటైంది. ఆకాశ్ దీప్(6/99) సంచల బౌలింగ్‌తో ఇంగ్లండ్ పతనాన్ని శాసించాడు. ఈ మ్యాచ్‌లో రెండు ఇన్నింగ్స్‌ల్లో డబుల్ సెంచరీ, సెంచరీతో రాణించిన శుభ్‌మన్ గిల్(269, 161)కు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డ్ దక్కింది.

ఆ రెండు తప్పిదాలే..

ఈ మ్యాచ్ అనంతరం తమ ఓటమిపై స్పందించిన బెన్ స్టోక్స్.. టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకోవడాన్ని సమర్థించుకున్నాడు. ఈ మ్యాచ్‌లో టీమిండియా అన్ని విభాగాల్లో తమ కంటే మెరుగైన ప్రదర్శన చేసిందని తెలిపాడు. ముఖ్యంగా రెండు తప్పిదాలు తమ విజయవకాశాలను దెబ్బతీసాయని చెప్పాడు. 'ఈ మ్యాచ్‌లో రెండు క్షణాలు కీలకంగా మారాయి. తొలి ఇన్నింగ్స్‌లో భారత్‌ను 200/5 కట్టడి చేసినప్పుడు మేం చాలా సంతోషించాం. కానీ వారిని త్వరగా ఆలౌట్ చేయలేకపోయాం. మా బ్యాటింగ్ సమయంలో 80 పరుగులే 5 వికెట్లు కోల్పోయాం. అక్కడి నుంచి తిరిగి పుంజుకోవడం చాలా కష్టం. ఈ రెండు తప్పిదాలే మా విజయవకాశాలను దెబ్బతీసాయి.

పుంజుకోలేకపోయాం..

టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకోవడం కష్టమైన నిర్ణయమే. కానీ నేను ముందుగా చెప్పినట్లు ప్రత్యర్థిని 200/5 కట్టడి చేశాం. అప్పుడు అందరూ సంతోషించారు. కానీ ఆట జరుగుతున్నా కొద్దీ పరిస్థితులు మా కంటే భారత్‌కే ఎక్కువ అనుకూలించాయి. ఈ మ్యాచ్‌లో మా కంటే భారత పేసర్లు మెరుగైన ప్రదర్శన చేయడంపై ఎలాంటి ఆందోళన లేదు. మేం కూడా ప్రతిదీ ప్రయత్నించాం. ప్రణాళికలను మార్చాం. జట్టు విజయం కోసం చేయగలిగినదంతా చేశాం. కానీ ప్రత్యర్థి ఆధిపత్యం చెలాయిస్తున్నప్పుడు తిరిగి మూమెంటమ్ అందుకోవడం చాలా కష్టం. అది వరల్డ్ బెస్ట్ టీమ్ అయిన భారత్‌పై మరీ కష్టం.

గిల్ బ్యాటింగ్ అద్భుతం..

శుభ్‌మన్ గిల్ అద్భుతమైన ఆటగాడు. అసాధారణ బ్యాటింగ్‌తో మా పతనాన్ని శాసించాడు. సుదీర్ఘమైన మ్యాచ్‌లో ఆఖరి రోజు బ్యాటింగ్ చేయడం చాలా కష్టం. మా ఆటగాళ్లంతా పూర్తిగా అలసిపోయారు. అయితే ఇది మళ్లీ మళ్లీ ఎదుర్కొనే పరిస్థితి. ఇందుకు అలవాటు పడాలి. జెమీ స్మిత్ జట్టులోకి వచ్చినప్పటి నుంచి మెరుగైన ప్రదర్శన చేస్తున్నాడు. వికెట్ కీపర్‌గా గుర్తింపు పొందకున్నా.. బ్యాట్‌తో అసాధారణ ప్రదర్శన కనబరుస్తున్నాడు. సహజమైన ఆటతో చెలరేగుతున్నాడు. హ్యారీ బ్రూక్ ఆడిన విధానం అద్భుతం. అతని ప్రదర్శన మా విజయానికి సరిపోకపోయినా గొప్పది. ఈ ఓటమి గురించి చర్చిస్తాం. ఈ వారం మాకు కఠినంగా గడిచింది. . లార్డ్స్‌లో ఎలా పుంజుకుంటామో చూడాలి.'అని బెన్ స్టోక్స్ చెప్పుకొచ్చాడు.

సంక్షిప్త స్కోర్లు:

భారత్ తొలి ఇన్నింగ్స్ 587 ఆలౌట్ (శుభ్‌మన్ గిల్ 269బీ షోయబ్ బషీర్ 3/167)

ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్ 407 ఆలౌట్ (జెమీ స్మిత్ 184 నాటౌట్, సిరాజ్ 6/70)

భారత్ రెండో ఇన్నింగ్స్ 427/6 డిక్లేర్డ్ (శుభ్‌మన్ గిల్ 161, జోష్ టంగ్ 2/93)

ఇంగ్లండ్ రెండో ఇన్నింగ్స్ 271 ఆలౌట్( జెమీ స్మిత్ 88, ఆకాశ్ దీప్ 6/91)

# తల్లిగా నటించడం ఒక ప్రైడ్



తెలుగమ్మాయి అయినప్పటికీ కోలీవుడ్ లో ఎక్కువ సినిమాలు చేసి అక్కడ మంచి గుర్తింపు తెచ్చుకున్నారు ఐశ్వర్య రాజేష్. సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో తెలుగు ఆడియన్స్ గుండెల్లో చెరగని ముద్ర వేసిన ఐశ్వర్య ఆ సినిమాలో వెంకటేష్ కు భార్యగా, నలుగురు పిల్లల తల్లిగా నటించి మెప్పించారు.

తాజాగా అమెరికాలో జరుగుతున్న తానా మహాసభలకు ఐశ్వర్య హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆ సినిమాలోని తన పాత్ర గురించి ఐశ్వర్య మాట్లాడారు. సినీ ఇండస్ట్రీలో ఉన్న స్టీరియోటైప్ క్యారెక్టర్ లను చేయడానికి తాను మొహమాటపడనని, కెరీర్లో తన క్యారెక్టర్ సెలక్షన్ గురించి, తాను ఎలాంటి పాత్రలను చేయాలనుకుంటున్నారో ఆమె ఈ సందర్భంగా మాట్లాడారు. సంక్రాంతికి వస్తున్నాం సినిమాలో ఐశ్వర్య నలుగురు పిల్లల తల్లిగా నటించిన సంగతి తెలిసిందే.ఐశ్వర్య వయసేమీ మరీ ఎక్కువ కాదు. ఈ ఏజ్ లో నలుగురు పిల్లల తల్లిగా నటిస్తే తర్వాత ఆఫర్లకు ఇబ్బందవుతేదేమోనని చాలా మంది ఇలాంటి పాత్రలు చేయడానికి అంతగా ఆసక్తి చూపించరు. కానీ ఐశ్వర్య మాత్రం ఆ పాత్రను ఒప్పుకోవడమే కాకుండా ఆ పాత్రలో ఒదిగిపోయి సినిమా సక్సెస్ లో కీలక పాత్ర పోషించారు. యాక్టర్లకు వయసు పరిమితి ఉండదని ఆమె ఈ సందర్భంగా తెలిపారు.మంచి నటిగా రాణించాలంటే ఎలాంటి క్యారెక్టర్‌నైనా చేయాల్సిందేనని, ఇలాంటి క్యారెక్టర్లు చేయడానికి వయసు అడ్డం కాదని, తాను చాలా సినిమాల్లో తల్లిగా నటించానని ఐశ్వర్య పేర్కొన్నారు. సంక్రాంతికి వస్తున్నాం సినిమాలో నలుగురు పిల్లలకు తల్లిగా నటించిన తాను, ఒకవేళ ఆ సినిమాకు పార్ట్2 ఉంటే తనకు ఆరుగురు పిల్లలుంటారని డైరెక్టర్ అనిల్ తనతో చెప్పారని తానా సభల్లో ఐశ్వర్య వెల్లడించారు. ఐశ్వర్య మాట్లాడిన మాటలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

# రచ్చ గెలిచి ఇంట ఓడిపోతున్న రష్మిక!




నేషనల్ క్రష్ రష్మికా మందన్నా పాన్ ఇండియా క్రేజ్ గురించి చెప్పాల్సిన పనిలేదు. టాలీవుడ్ నుంచి ఈ రేంజ్ ని సక్సెస్ సాధించింది. ఇప్పుడు పాన్ ఇండియాలో రష్మిక ఓ సంచలనం. స్టార్ హీరోలే ఆమెతో నటించడానికి క్యూలో ఉన్నారు. బాలీవుడ్ సైతం రష్మిక డేట్లు కోసం ఎదురు చూసే సన్నివేశం తలెత్తింది. ఆమె బ్రాండ్ తో వందల కోట్ల వ్యాపారానికి అవకాశం ఉంది.

అంత గొప్ప సక్సస్ ని రష్మిక సాధించింది.కానీ ఏం లాభం రచ్చ గెలిచినా ఇంట మాత్రం ఎప్పటికప్పుడు ఓడిపోతూనే ఉంది. సొంత పరిశ్రమ కన్నడ నుంచి మాత్రం నిత్యం వ్యతిరేకతను ఎదుర్కొంటూనే ఉంది. ఏ ముహూర్తాన కన్నడ నుంచి తెలుగు నాటకు వచ్చిందో? అప్పటి నుంచి రష్మికకు సొంత భాష నుంచి వ్యతిరేకత వ్యకతమవుతోంది. రక్షిత్ శెట్టి తో బ్రేక్ అయిన తర్వాత తప్పంతా రష్మికదే అన్నట్లు అక్కడ మీడియా హైలైట్ చేసింది.ఆ తర్వాత కన్నడలో వచ్చిన కొన్ని సినిమాలకు నో చెప్పింది. ఓ సందర్భంలో తాను తెలుగు బిడ్డనే అన్న వ్యాఖ్యలు కూడా చేసింది. దీంతో కన్నడ ఇండస్ట్రీ సహా జనాలు రష్మికపై భగ్గుమన్నారు. సొంత పరిశ్రమనే తక్కువ చేస్తావా? అంటూ మండిపడ్డారు. అవన్నీ మర్చిపోయి తాజాగా కన్నడ నాట ఓ ఫిలిం పెస్టివ్ లకు అతిధిగా ఆహ్వానం అందింది రష్మికకు. కానీ రష్మిక ఆ కార్యక్రమానికి హాజరు కాలేదు.దీంతో మరోసారి అమ్మడిపై వ్యతిరేకత పవనాలు వీచాయి. ఈ సారి ఏకంగా రాజకీయ నాయకులకే టార్గెట్ అయింది. సొంత రాష్ట్ర అంత లోకువ అయిందా? అంటూ మండిపడ్డారు. కొడవ కమ్యునిటీ నుంచి నువ్వు ఒక్కదానివే హీరోయిన్ అనుకుంటున్నావా? ప్రేమ , శ్వేత చెంగప్ప, నిధి సుబ్బయ్య కూడా హీరోయిన్లు అయ్యారంటూ గుర్తు చేసారు. ఓ సందర్భంలో రష్మిక కొడవ కమ్యునిటీ నుంచి హీరోయిన్ అయింది తా నొక్కరే అని వ్యాఖ్యానించింది. ఆ వ్యాఖ్యలకు తాజాగా కౌంటర్ ఇచ్చారు. ఇలా రష్మిక రచ్చ గెలిచినా ఇంట ఓడిపోతూనే ఉంది.

# చీరలో సంయుక్తా... ట్రెడిషనల్ టచ్‌తో గ్లామర్ ట్రీట్

టాలీవుడ్‌లో తనదైన నటనతో గుర్తింపు పొందిన సంయుక్తా, ఇప్పుడు తన గ్లామర్ ఫోటోషూట్లతో సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. తాజాగా ఆమె ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేసిన ఈ చీర లుక్ ఫోటోలు వైరల్ అవుతున్నాయి. బ్లష్ పింక్ కలర్ ఎంబ్రాయిడరీ చీరలో మెరిసిపోతూ, ట్రెడిషనల్ జ్యూలరీ, గజ్రాతో ఆమె లుక్‌కు ఫ్యాషన్ ప్రపంచం పాజిటివ్ గా రెస్పాండ్ అవుతోంది.ఈ ఫోటోషూట్‌లో ఆమె ధరించిన చీర, బ్లౌజ్ డిజైన్, మేకప్ నుంచి హెయిర్ స్టైలింగ్ వరకు ప్రతీదీ మినిమలిస్టిక్‌గా ఉండేలా స్టైలింగ్ టీమ్ ప్లాన్ చేసింది. నాజూకు హావభావాలతో రిఫైన్డ్ మేకప్, మాయ చూపే చూపులతో సంయుక్తా ఎక్స్‌ప్రెషన్స్ మనసుల్లో చెరగని ముద్ర వేసింది. సాధారణ చీరను కూడా ఓ కళాఖండంగా మార్చగలిగే టాలెంట్ ఆమె సొంతమని ఈ ఫోటోలు మరోసారి నిరూపించాయి.అంతేకాదు, సంయుక్తా కెరీర్ పరంగా కూడా ఇప్పుడు సూపర్ పేస్‌లో ఉంది. నిఖిల్ హీరోగా తెరకెక్కుతున్న పీరియాడిక్ యాక్షన్ మూవీ స్వయంభులో ఆమె హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ చిత్రం భారీ అంచనాలతో తెరకెక్కుతోంది. ఇందులో ఆమె పాత్రలో గ్లామర్‌తో పాటు బలమైన ఎమోషన్ కూడా ఉంటుందని టాక్. ఈ సినిమాతో పాటు మలయాళ స్టార్ మోహన్ లాల్, హీరో రామ్‌తో కూడా ఓ భారీ సినిమాలో నటిస్తోంది.పలు భాషల్లో తన క్రేజ్ పెంచుకుంటున్న సంయుక్తా, ఒకవైపు కమర్షియల్ సినిమాలు చేస్తూ.. మరోవైపు నటనకు అవకాశమిచ్చే కంటెంట్ డ్రివన్ పాత్రలను కూడా ఎంచుకుంటోంది. ఇటీవలి కాలంలో శర్వానంద్, బెల్లంకొండ శ్రీనివాస్ సినిమాలకు కూడా ఆమె పేరు తెరపై వినిపిస్తోంది. ఇక సోషల్ మీడియాలో ఆమె యాక్టివిటీ చూస్తే, ప్రతి లుక్‌తో ఫ్యాషన్ లవర్స్‌కి ప్రేరణనిచ్చేలా ఉంటోంది. ఈ ఫోటోషూట్‌తో మరోసారి ఆమె అందం, అభిరుచి, ఆత్మవిశ్వాసం సోషల్ మీడియాలో అందరినీ ఆకట్టుకుంది.



EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM